Crime Mirror QR Code

https://epaper.crimemirror.com/

# క్రైమ్ మిర్రర్®

Voice of Anti Corruption

హైదరాబాద్
18-11-2024
వెల: రూ.5/-
పేజీలు: 10+10
సంపుటి:14
సంచిక: 8

PUBLISHED FROM HYDERABAD CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD



## అధికార లాంఛనాలతో నారా రామ్మూర్తి అంత్యక్రియలు

- తమ్ముడి పాడె మోసిన చంద్రబాబు
- కన్నీటి పర్యంతమైన ముఖ్యమంత్రి
- నారావారిపల్లిలో తల్లిదండ్రుల సమాధుల పక్కనే చితి ఏర్పాటు
- నిప్పంటించిన రోహిత్, గిరీష్
- మహారాష్ట్ర గవర్నర్ సహా పలువురు రాజకీయ, సినీ ప్రముఖుల హాజరు


తిరుపతి: అనారోగ్యంతో కన్నుమూసిన చంద్రగిరి మాజీ ఎమ్మెల్యే, సీఎం చంద్రబాబు సోదరుడు నారా రామ్మూర్తి నాయుడి పార్థివ దేహానికి ఆదివారం మధ్యాహ్నం తిరుపతి జిల్లా నారావారిపల్లి లో అధికార లాంఛనాలతో అంత్యక్రియలు జరిగాయి. సీఎం చంద్రబాబు, మంత్రి లోకేశ్ దంపతులు, నారా, నందమూరి కుటుంబాలకు చెందిన వారు పాల్గొని రామ్మూర్తికి తుది వీడ్కోలు పలికారు. మహారాష్ట్ర గవర్నర్ సీపీ రాధాకృష్ణన్ సహా పలువురు రాజకీయ, సినీ ప్రముఖులు హాజరై నివాళులర్పించారు. శనివారం హైదరాబాద్‌లోని ఏఐజీ ఆస్పత్రిలో మృతి చెందిన రామ్మూర్తినాయుడి

2లో

# గ్రీన్ హైడ్రోజన్.. కొత్త విజన్!

### రాష్ట్రంలో గ్రీన్ హైడ్రోజన్, అనుబంధ ఇంధనాల పరిశ్రమలపై సర్కారు ఫోకస్

- భారీ రాయితీ, ప్రోత్సాహకాలను ప్రకటించే యోచన
- ఇంటిగ్రేటెడ్ గ్రీన్ హైడ్రోజన్, గ్రీన్ అమోనియా, గ్రీన్ మిథనాల్ ప్రాజెక్టులకూ వర్తింపు
- తెలంగాణ రెన్యూవబుల్ ఎనర్జీ పాలసీ
- 2024లో ప్రకటించనున్న ప్రభుత్వ



2లో

రాష్ట్రంలో గ్రీన్ హైడ్రోజన్, అనుబంధ ఉత్పత్తుల (డెరివెటివ్స్) పరిశ్రమలను ప్రోత్సహించేందుకు ప్రభుత్వం భారీ రాయితీలు, ప్రోత్సాహకాలను ప్రకటించబోతోంది. ఈ మేరకు త్వరలో తెలంగాణ రెన్యూవబుల్ ఎనర్జీ పాలసీ-2024ను రూపొందించింది. స్వచ్ఛమైన ఇంధనంగా ప్రాచుర్యంలోకి వచ్చిన గ్రీన్ హైడ్రోజన్‌ను రవాణా (హైడ్రోజన్ సెల్ ఆధారిత వాహనాలు)తోపాటు ఎరువులు, రసాయనాల తయారీ, ఇతర కర్మాగారాల్లో ఇంధనంగా ప్రోత్సహించడం ద్వారా 'నెట్ జీరో'ఉద్గారాల ఆర్థిక వ్యవస్థగా రాష్ట్రాన్ని తీర్చిదిద్దడానికి ప్రణాళికలు సిద్ధం చేస్తోంది

2లో

## ఈవీ.. ట్యాక్స్ ఫ్రీ

# ఢిల్లీకి చేరిన 'లగచర్ల'!

- గిరిజన రైతుల అరెస్టులపై విచారణకు డిమాండ్
- వెంటనే సహాయం అందించి రక్షణ కల్పించాలనే విజ్ఞప్తులు
- ఆదివారం ఢిల్లీకి చేరుకున్న బాధిత కుటుంబాల సభ్యులు
- నేడు జాతీయ ఎస్సీ, ఎస్టీ కమిషన్.. మానవ హక్కుల కమిషన్‌కు ఫిర్యాదు చేయనున్న బాధితులు



న్యూఢిల్లీ/బొంరాస్‌పేట: సీఎం రేవంత్‌రెడ్డి ప్రాతినిధ్యం వహిస్తున్న కొడంగల్ నియోజకవర్గం లగచర్లలో అధికారులపై దాడి, గిరిజన రైతుల అరెస్టుల అంశం ఢిల్లీకి చేరింది. రైతుల అరెస్టులపై తక్షణమే విచారణ జరిపించాలని... బాధితులకు వెంటనే సహాయం అందించి, రక్షణ కల్పించాలంటూ ఇప్పటికే జాతీయ ఎస్సీ, ఎస్టీ, బీసీ కమిషన్లకు ఆన్‌లైన్ ద్వారా 19 ఫిర్యాదులు అందాయి.

2లో

# మోదీకి నైజీరియా రెండో అత్యున్నత అవార్డు

### రాణి ఎలిజబెత్ తర్వాత తొలిసారి ఓ విదేశీ వ్యక్తికి

### కల్పితం కొంత కాలమే.. నిజం వెలుగుచూస్తోంది

- సామాన్యులకు కూడా అర్థమయ్యేలా చూపించారు
- సబర్మతీ రిపోర్టు సినిమాపై ప్రధాని ప్రశంస
- నైజీరియాలో ప్రధానికి ఘన స్వాగతం



న్యూఢిల్లీ,: తొలిసారి నైజీరియా పర్యటనకు వెళ్లిన ప్రధాని మోదీకి ఆ దేశంలో అరుదైన గౌరవం దక్కింది. నైజీరియా రెండో అత్యున్నత పురస్కారం అయిన 'గ్రాండ్ కమాండర్ ఆఫ్ ది ఆర్డర్ ఆఫ్ ది నైగర్' అవార్డుతో ఆ దేశం మోదీని సత్కరించింది.

2లో

# అమెరికాలో భారీగా ప్రభుత్వ ఉద్యోగుల తొలగింపు

- వృథా ఖర్చుల తగ్గింపే రాబోయే ట్రంప్ సర్కార్ లక్ష్యం
- ఇది అణుబాంబు తయారీలాంటి 'మన్‌హట్టన్ ప్రాజెక్టు'
- అధికార యంత్రాంగానికి 'షేవింగ్' తప్పదు
- 'కరెంటు రంపాన్ని' ఉపయోగిస్తాం: వివేక్ మస్వామి



వాషింగ్టన్, నవంబరు 17: అనవసర ఖర్చులు తగ్గించేందుకు బడ్జెట్‌లో కోతలు విధించడమే ప్రథమ లక్ష్యమని ప్రకటించిన అమెరికా నూతన అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఆలోచనలను కార్యరూపంలోకి తెచ్చేందుకు కసరత్తు మొదలైంది.

# గురుకులాల్లో మృత్యుఘోష

- 42 ర్బుసవత్ం ఎఱవస ఱఅ 11 ఎశీత్స్త్రం
- 11 నెలల్లో 42 మంది విద్యార్థుల మృతి
- మొద్దునిద్ర వీడని సర్కార్: మాజీ మంత్రి హరీశ్‌రావు



### వేలాదిమంది పేదలనుఎక్కడకు

# వెళ్లగొడతారు?

### 'మూసీనిద్ర' కార్యక్రమంలో కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి

అంబర్‌పేట/మలక్‌పేట: దశాబ్దాల తరబడి మూసీ పరీవాహక ప్రాంతాల్లో నివసిస్తూ..కష్టపడి కట్టుకున్న ఇళ్లను ప్రభుత్వం

క్రైమ్ మిర్రర్
Voice of Anti Corruption
తెలంగాణ
2
సోమవారం
18-11-2024

# ఢిల్లీకి చేరిన 'లగచర్ల'!

(మొదటి పేజీ తరువాయి)

అంతేకాదు నేరుగా ఈ కమిషన్లతోపాటు మానవ హక్కుల కమిషన్ (ఎన్‌హెచ్ఆర్సీ)కు ఫిర్యాదు చేసేందుకు కొందరు లగచర్ల బాధితులు, కుటుంబ సభ్యులు ఆదివారమే ఢిల్లీకి చేరుకున్నారు. సోమవారం జాతీయ ఎస్సీ, ఎస్టీ కమిషన్, ఎన్‌హెచ్ఆర్సీలను కలిసి.. సీఎం రేవంత్‌రెడ్డి ప్రభుత్వం, పోలీసులపై ఫిర్యాదు చేయనున్నారు. బాధితులకు మద్దతుగా బీఆర్ఎస్ మాజీ మంత్రి సత్యవతిరాథోడ్, ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్, ఎమ్మెల్యేలు కోవ లక్ష్మి, అనిల్‌జాదవ్ కూడా ఢిల్లీకి వెళ్లారు.

**పోలీసులు వేధిస్తున్నారంటూ ఆందోళన**

వికారాబాద్ జిల్లా దుద్యాల్ మండలంలో ఫార్మా విలేజీ కోసం రాష్ట్ర ప్రభుత్వం భూసేకరణ చేపట్టింది. తాము భూములు ఇవ్వబోమంటూ అక్కడి గిరిజన రైతులు కొంతకాలం నుంచి ఆందోళన చేస్తున్నారు. ఇటీవల భూసేకరణ అంశంపై గ్రామసభ నిర్వహించేందుకు అధికారులు వెళ్లగా.. స్థానికులు తీవ్ర నిరసన వ్యక్తం చేశారు. ఈ క్రమంలో కొందరు కలెక్టర్, అధికారులపై దాడికి దిగారు. ఈ ఘటనపై తీవ్రంగా స్పందించిన పోలీసులు.. మూడు కేసులు నమోదు చేసి, 20 మందికిపైగా అరెస్టు చేశారు. మరికొందరి కోసం గాలింపు జరుపుతున్నారు. అయితే పోలీసులు తమ పట్ల అమానుషంగా వ్యవహరిస్తున్నారని గిరిజన కుటుంబాలు ఆరోపిస్తున్నాయి. తమ భూములు కోల్పోతామేమోనన్న భయంతోనే నిరసన వ్యక్తం చేశామని చెబుతున్నాయి. కానీ పోలీసులు అర్ధరాత్రి గ్రామానికి విద్యుత్ సరఫరా ఆపేసి మరీ, ఇళ్లపై దాడి చేశారని బాధిత కుటుంబాల వారు ఆరోపిస్తున్నారు.

తమ వారిని తీవ్రంగా కొట్టి అరెస్టు చేశారని.. మహిళలను కూడా వేధించారని పేర్కొంటున్నారు. ఈ అంశంలో కల్పించుకుని తమకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తున్నారు. సోమవారం ఎస్సీ, ఎస్టీ, మానవ హక్కుల కమిషన్లకు ఈ అంశాలపై ఫిర్యాదులు చేయనున్నారు.

**నేడు లగచర్లకు ఎస్టీ కమిషన్ జాతీయ సభ్యుడి రాక**

కొడంగల్ రూరల్: లగచర్ల, ఫార్మా విలేజీ ప్రతిపాదిత ప్రాంతాల్లో సోమవారం ఉదయం 10 గంటలకు ఎస్టీ కమిషన్ జాతీయ సభ్యుడు హుస్సేన్ నాయక్, గిరిజన మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు కల్యాణ్‌నాయక్, ఎంపీలు కొండా విశ్వేశ్వర్‌రెడ్డి, డీకే అరుణ, బీజేపీ జిల్లా అధ్యక్షుడు మాధవరెడ్డి పర్యటించనున్నట్లు గిరిజన మోర్చా నేతలు తెలిపారు. వారు బాధిత కుటుంబాలకు భరోసా ఇవ్వడంతోపాటు, గిరిజనుల అభిప్రాయాలు తెలుసుకుంటారని వెల్లడించారు.

# మోదీకి నైజీరియా రెండో అత్యున్నత అవార్డు

(మొదటి పేజీ తరువాయి)

ఈ అవార్డును ఆదివారం మోదీకి అందజేసింది. నైజీరియన్లు కాకుండా.. 1969లో క్వీన్ ఎలిజబెత్ తర్వాత ఈ అవార్డును అందుకున్న రెండో విదేశీ వ్యక్తి మోదీనే కావడం విశేషం. ఈ అవార్డును తనకు అందజేసిన నైజీరియా ప్రభుత్వానికి, ఆ దేశ ప్రజలకు మోదీ కృతజ్ఞతలు తెలిపారు. ఈ అవార్డును 140 కోట్ల భారతదేశ ప్రజలకు అంకితం చేస్తున్నట్లు ఆయన ప్రకటించారు. విదేశాల్లో మోదీ అందుకున్న అత్యున్నత అంతర్జాతీయ అవార్డుల్లో ఇది 17వ పురస్కారం. ఆ దేశాధ్యక్షుడు బోలా అహ్మద్ తినూబూ ఆహ్వానం మేరకు ఆదివారం నైజీరియా చేరుకున్న మోదీకి అక్కడ ఘన స్వాగతం లభించింది. నైజీరియా ప్రధానమంత్రి నెసోమ్ ఎజెన్వో ఎయిర్‌పోర్టుకు చేరుకుని మోదీని అబుజా నగరంలోకి ఆహ్వానిస్తున్నట్లు సంకేతంగా ఓ తాళాన్ని అందజేశారు. ఓ వ్యక్తిపై నమ్మకం, గౌరవానికి సూచికగా నైజీరియన్లు ఆ తాళాన్ని అందజేస్తారని భారత విదేశీ వ్యవహారాలశాఖ ఎక్స్‌లో పేర్కొంది. అనంతరం ఆ దేశాధ్యక్ష భవనానికి చేరుకున్న మోదీ నైజీరియా అధ్యక్షుడు బోలా అహ్మద్ తినుబూతో సమావేశమై ఇరు దేశాల మధ్య బంధం మరింత బలోపేతమయ్యేందుకు తీసుకోవాల్సిన చర్యల గురించి చర్చించారు. నైజీరియా పర్యటన అనంతరం జీ- 20 సదస్సులో పాల్గొనేందుకు మోదీ బ్రెజిల్ వెళ్లనున్నారు. అటు నుంచి గయానా వెళ్లి భారత్‌కు తిరిగి రానున్నారు.

# అధికార లాంఛనాలతో నారా రామ్మూర్తి అంత్యక్రియలు

భౌతికకాయాన్ని ఆదివారం ఉదయం మంత్రి నారా లోకేశ్, రామ్మూర్తి నాయుడు తనయులు నారా రోహిత్, నారా గిరీష్ విమానంలో తిరుపతికి తీసుకువచ్చారు. తర్వాత సీఎం చంద్రబాబు, భువనేశ్వరి, కోడలు బ్రాహ్మణి, మనవడు దేవాన్ష్ మరో విమానంలో వచ్చారు. వీరితోపాటు చంద్రబాబు సోదరి హైమావతి తదితరులు రామ్మూర్తి నాయుడి పార్థివదేహంపై పుష్ప గుచ్ఛాలు ఉంచి నివాళులర్పించారు. స్వగ్రామం నారావారి పల్లిలోని ఇంటి నుంచి మధ్యాహ్నం 2.30 గంటలకు అంతిమయాత్ర మొదలు కాగా సీఎం చంద్రబాబు, మంత్రి లోకేశ్‌లు పాడె మోశారు. చంద్రబాబు తల్లిదండ్రుల సమాధుల సమీపంలోనే అధికార లాంఛనాల నడుమ అంత్యక్రియలు జరిగాయి. గౌరవసూచకంగా తొమ్మిది మంది ఆర్మ్‌డ్ రిజర్వ్ పోలీసులు మూడు రౌండ్లు గాలిలోకి కాల్పులు జరిపారు. 3.50 గంటలకు నారా రోహిత్, నారా గిరీష్ తండ్రి చితికి నిప్పంటించారు. కాగా, అంత్యక్రియలకు పలువురు రాజకీయ, సినీ ప్రముఖులు హాజరై రామ్మూర్తినాయుడికి నివాళులు అర్పించారు. మహారాష్ట్ర గవర్నర్ సీపీ రాధాకృష్ణన్, హీరోలు నాగశౌర్య, రాజేంద్రప్రసాద్, మోహన్‌బాబు, మంచు మనోజ్, నిర్మాత ఎన్వీ ప్రసాద్, మాజీ మంత్రులు అమరనా?థ్‌రెడ్డి, దేవినేని ఉమామహేశ్వరరావు, సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి, కొత్తపల్లి సుబ్బారాయుడు తదితరులు రామ్మూర్తి నాయుడి భౌతికకాయానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఎమ్మార్పీఎస్ నేత మంద కృష్ణమాదిగ స్వయంగా డప్పు కొట్టి నివాళులర్పించారు.

**చంద్రబాబు కన్నీటిపర్యంతం**

సోదరుడి అంత్యక్రియలకు హాజరైన చంద్రబాబు, ఆయన తనయుడు లోకేశ్ విషణ్ణ వదనాలతో కనిపించారు. నారావారిపల్లిలో స్వగృహానికి వచ్చింది మొదలు అంత్యక్రియలు ముగిసి తిరిగి ఇంటికి చేరేవరకు వారు మౌనంగానే ఉన్నారు. పార్థివ దేహం వద్ద పినతండ్రి తనయులు రోహిత్, గిరీష్ విలపిస్తుండగా లోకేశ్ వారి పక్కనే కూర్చుని అనునయించారు. తమ్ముడి పార్థివదేహాన్ని అంతిమయాత్రకు కదలించినపుడు, అంత్యక్రియల సందర్భంలోనూ చంద్రబాబు కన్నీటి పర్యంతమయ్యారు.

**నేటి సాయంత్రం దాకా స్వగ్రామంలోనే బాబు**

తమ్ముడి అంత్యక్రియల కోసం ఆదివారం నారావారిపల్లి వచ్చిన సీఎం చంద్రబాబు సోమవారం సాయంత్రం దాకా ఇక్కడే ఉండనున్నారు. సతీమణి భువనేశ్వరి, తనయుడు లోకేశ్ కూడా ఆయనతో పాటే నారావారిపల్లిలో ఉంటారు.

# గ్రీన్ హైడ్రోజన్.. కొత్త విజన్!


ద్వారా 'నెట్ జీరో'ఉద్గారాల ఆర్థిక వ్యవస్థగా రాష్ట్రాన్ని తీర్చిదిద్దడానికి ప్రణాళికలు సిద్ధం చేస్తోంది. భూతాపాన్ని నియంత్రించేందుకు ప్రపంచవ్యాప్తంగా కర్బన ఉద్గారాలను తగ్గించాలన్న చర్చ చాలాకాలం నుంచి సాగుతోంది. ఈ క్రమంలో శిలాజ ఇంధనాలకు బదులుగా కాలుష్య రహిత 'గ్రీన్ హైడ్రోజన్'ను ఇంధనంగా వినియోగించాలనే ప్రతిపాదనలు ఉన్నాయి. కేంద్ర ప్రభుత్వం 2022 ఫిబ్రవరిలో ప్రకటించిన నేషనల్ హైడ్రోజన్ మిషన్‌లో 2030 నాటికి దేశంలో ఏటా 5 మిలియన్ టన్నుల గ్రీన్ హైడ్రోజన్‌ను ఉత్పత్తి చేయాలని లక్ష్యంగా నిర్దేశించుకుంది. ఇందుకు అనుగుణంగా రాష్ట్రంలో గ్రీన్ హైడ్రోజన్ తయారీ, డెరివేటివ్స్ వినియోగాన్ని పెద్ద ఎత్తున ప్రోత్సహించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. గ్రీన్ హైడ్రోజన్ నుంచి ఉత్పత్తి చేసే గ్రీన్ అమోనియా, గ్రీన్ మిథనాల్ ఇంధనాలనే డెరివేటివ్స్‌గా పరిగణిస్తారు.

**పరికరాలపై 25% పెట్టుబడి రాయితీ!**

ఎలక్ట్రోలైజర్ ఆధారిత గ్రీన్ హైడ్రోజన్ ప్రాజెక్టులకు.. ప్రతి మెగావాట్ /1,400 టీపీఏకు గరిష్ఠంగా రూ.కోటి చొప్పున ఎలక్ట్రోలైజర్ పరికరాలు, ప్లాంట్ వ్యయంలో 25శాతం వరకు రాయితీని అందిస్తారు. కనీసం150 కేటీపీఏ సామర్థ్యముండే హైడ్రోజన్ ప్లాంట్లకే సబ్సిడీ ఇవ్వనున్నారు. ఇక గ్రీన్ హైడ్రోజన్ ప్లాంట్లలో వినియోగించే ఎలక్ట్రోలైజర్ పరికరాల తయారీ ప్రాజెక్టులకూ పెట్టుబడి వ్యయంలో 25శాతం వరకు రాయితీ అందిస్తారు. కనీసం 500 మెగావాట్ల సామర్థ్యం కలిగిన తొలి 5 ప్లాంట్లకే ఇది వర్తిస్తుంది. గ్రీన్ హైడ్రోజన్ రీఫ్యూయలింగ్ స్టేషన్ల ఏర్పాటుకు కూడా పెట్టుబడి వ్యయంలో 25శాతం రాయితీ అందిస్తారు. తొలి 10 యూనిట్లకు మాత్రమే వర్తిస్తుంది. వీటికి అవసరమైన పరికరాల కొనుగోళ్లపై పూర్తి ఎస్‌జీఎస్టీని రీయింబర్స్ చేస్తారు.

# ఈవీ.. ట్యాక్స్ ఫ్రీ

(మొదటి పేజీ తరువాయి)



హైదరాబాద్: ఇక నుంచి కొనుగోలు చేసే ప్రతీ ఎలక్ట్రిక్ వాహనానికి రాయితీ వర్తించనుంది. రిజిస్ట్రేషన్ చార్జీలు, లైఫ్ ట్యాక్స్ సహా అన్ని రకాల పన్నులు చెల్లించాల్సిన పని ఉండదు. ఈ మేరకు ఎలక్ట్రిక్ వాహన పాలసీని మారుస్తూ రాష్ట్ర ప్రభుత్వం కొత్త విధానాన్ని ప్రకటించింది. 2021లో బీఆర్ఎస్ ప్రభుత్వం తొలిసారి రాష్ట్రంలో ఎలక్ట్రిక్ వాహన విధానాన్ని అమలులోకి తెచ్చింది. తక్కువ వాహనాలే ఉంటాయన్న ఉద్దేశంతో.. కొనుగోలు చేసే తొలి 5 వేల కార్లకు, ద్విచక్ర వాహనాల్లో తొలి 2 లక్షల వాహనాలకు..

ఇలా అన్ని కేటగిరీలు కలిపి దాదాపు 2.25 లక్షల వాహనాలకు ఆ రాయితీలను పరిమితం చేశారు. వాటిల్లో దాదాపు 1.60 లక్షల వాహనాలు భర్తీ అయ్యాయి. కార్లలో 5 వేల పరిమితి దాటి పోయింది. కొత్తగా కార్లు కొనేవారికి రాయితీలు అందే పరిస్థితి లేకుండా పోయింది. దీంతో ఆ విధానాన్ని సమూలంగా మార్చాలని నిర్ణయించిన కాంగ్రెస్ ప్రభుత్వం, వాహనాల సంఖ్యతో ప్రమేయం లేకుండా.. ఎన్ని వాహనాలు కొన్నా, రాయితీ వర్తించేలా కొత్త విధానాన్ని ప్రకటిస్తూ జీఓ నెం.41 జారీ చేసింది. గతంలో ఉన్న రాయితీ విధానాన్ని యథావిధిగా కొనసాగిస్తూనే, రాయితీ పొందే వాహనాల సంఖ్యపై సీలింగ్ ఎత్తేసింది. ఇక నుంచి ఎంతమంది, ఎన్ని వాహనాలు కొన్నా పూర్తి రాయితీ వర్తించేలా పాలసీలో మార్పులు చేసింది. అయితే బస్సుల వరకు వచ్చే సరికి కొన్ని పరిమితులు విధించింది. ఆర్టీసీ బస్సులు, ఉద్యోగులను ఉచితంగా తరలించేందుకు వినియోగించే ప్రైవేట్ కంపెనీల బస్సులకు మాత్రం పూర్తి రాయితీలు వర్తిస్తాయి.

# అమెరికాలో భారీగా ప్రభుత్వ ఉద్యోగుల తొలగింపు

(మొదటి పేజీ తరువాయి)

అధికారం చేపట్టిన వెంటనే అమలు చేసేలా కసరత్తు జరుగుతోంది. ఇందుకోసం ప్రపంచ కుబేరుడు, టెస్లా సీఈవో ఎలాన్ మస్క్‌బీ భారత సంతతికి చెందిన బయోటెక్ కంపెనీ సీఈవో, రిపబ్లికన్ పార్టీ నాయకుడు వివేక్ రామస్వామి ఆధ్వర్యంలో ప్రభుత్వ సామర్థ్య విభాగం (డిపార్ట్‌మెంట్ ఆఫ్ గవర్నమెంట్ ఎఫీషియన్సీ–డోగ్) ప్రత్యేకంగా ఏర్పాటైంది. ప్రభుత్వ విభాగాల్లో సామర్థ్యం పెంచడమంటే భారీగా ఉద్యోగాల్లో కోత విధించడమేనని ఈ ఇరువురు సీఈవోలు భావిస్తున్నారు. ఇటీవల ట్రంప్ సొంత ఎస్టేట్ అయిన మార్ ఎ లాగోలో జరిగిన సన్మాన సభలో వివేక్ ప్రసంగిస్తూ "మస్క్, నేను కలిసి వాషింగ్టన్‌లోని అధికార యంత్రాంగంలో పనిచేస్తున్న లక్షలాది మంది 'ఎన్నిక ద్వారా నియమితులుకాని ఉద్యోగుల'ను బయటకు పంపి వేస్తాం.మేం ఆ పొజిషన్‌లో ఉన్నాం"అని చెప్పారు."మస్క్ గురించి మీకు పూర్తిగా తెలియదు. ప్రభుత్వ ఉద్యోగులను తగ్గించడానికి ఆయన పెద్ద కరెంటు రంపమే తెస్తున్నారు. చాలా సరదాగా ఉంటుందిలే" అని వ్యాఖ్యానించారు. ఈ 'కరెంటు రంపం' ఆలోచనను అర్జెంటీనా అధ్యక్షుడు జావియర్ మిలేయి నుంచి తీసుకున్నట్టు కనిపిస్తోంది. అధికారం చేపట్టిన వెంటనే సాహసోపేత పొదుపు చర్యలు తీసుకుంటానని మిలేయి ప్రకటించారు. 'ఆర్థిక పోకిరీ', 'అరాచక పెట్టుబడిదారుడు'నని స్వయంగా చెప్పుకొన్నారు. అధికార యంత్రాంగం, ఆర్థిక లోటును తగ్గించేందుకు 'కరెంటు రంపాన్ని' ఉపయోగిస్తానని ప్రకటించారు. ఆ భావననే వివేక్ తీసుకున్నట్టు కనిపిస్తోంది. ప్రభుత్వ యంత్రాంగాన్ని 'క్షవరం' చేయాల్సి ఉందని ఆయన అన్నారు. "ప్రభుత్వ యంత్రాంగం సైజును 'షేవింగ్'" చేయడం మా లక్ష్యం. ఇది మాత్రం సాధ్యమైనంత వరకు పారదర్శంగా జరగాలి"అని పేర్కొన్నారు. ఈ కసరత్తును ఆయన 'ఆధునిక మాన్‌హట్టన్ ప్రాజెక్టు' అని అభివర్ణించారు.

# వేలాదిమంది పేదలనుఎక్కడకు వెళ్లగొడతారు?

(మొదటి పేజీ తరువాయి)

కూలగొడితే తామంతా ఎక్కడకు వెళ్లాలి అనే ఆవేదనలో అక్కడి ప్రజలు ఉన్నారని కేంద్రమంత్రి జి.కిషన్‌రెడ్డి తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం మూసీ పరీవాహక ప్రాంత ప్రజలపై కక్షపూరిత ధోరణి అవలంభిస్తుందని మండిపడ్డారు. వేలాదిమంది పేద ప్రజలను నిరాశ్రయులను చేయకుండా రాష్ట్ర ప్రభుత్వం మూసీ సుందరీకరణ పనులు చేపట్టాలని కిషన్‌రెడ్డి డిమాండ్ చేశారు. మూసీ బాధితుల కోసం బీజేపీ చేపట్టిన మూసీనిద్ర కార్యక్రమంలో భాగంగా గోల్నాక డివిజన్ పరిధిలోని తులసీరామ్‌నగర్‌లో కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి నిద్రించారు. ఆదివారం ఉదయం నిద్ర లేచినంతరం బస్తీ వాసులతో కలిసి అల్పాహారం తీసుకున్నారు. బస్తీల్లో పర్యటించి అక్కడి ప్రజల జీవన పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. పరీవాహక ప్రాంతాల్లో నివసించే ప్రజలు మూసీతో ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కోవడం లేదని తాను గమనించినట్టు కిషన్‌రెడ్డి చెప్పారు. వందేళ్ల క్రితం మూసీనదికి నిజాం రాజు ప్రహరీ నిర్మించారని, ప్రస్తుతం అలాంటి ప్రహరీ నిర్మించి పేదల ఇళ్ల జోలికి వెళ్లరాదని రాష్ట్ర ప్రభుత్వానికి సూచించారు. తాను మూసీ పక్కన నివసించే శంకరమ్మ ఇంట్లో నిద్రించి వారి ఇబ్బందులను తెలుసుకున్నానని, ఇలాంటి శంకరమ్మలు ఎంతో మంది ఆవేదనతో ఉన్నారన్నారు. పేదల ఇళ్లకు ఇబ్బంది లేకుండా మూసీ సుందరీకరణ చేస్తామంటే బీజేపీ శ్రేణులు శ్రమదానం చేస్తాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నేతలు చింతల రాంచంద్రారెడ్డి, గౌతమ్‌రావు, అజయ్‌కుమార్, రవీందర్‌గౌడ్ పాల్గొన్నారు. లగచర్ల ఘటన ప్రభుత్వ పనితీరుకు నిదర్శనం : డాక్టర్ లక్ష్మణ్ లగచర్ల ఘటన రాష్ట్ర ప్రభుత్వ పనితీరుకు నిదర్శనమని బీజేపీ ఎంపీ డాక్టర్ లక్ష్మణ్ అన్నారు. మూసారంబాగ్ శాలివాహననగర్‌లో మూసీనిద్ర ముగింపు కార్యక్రమం సందర్భంగా ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. మూసీ బాధితులకు భరోసా కల్పించడానికి చేపట్టిన మూసీనిద్ర కార్యక్రమాన్ని అపహాస్యం చేస్తూ అధికార మదంతో కాంగ్రెస్ నేతలు మాట్లాడుతున్నారన్నారు.

# రావణకాష్టంలా మణిపూర్

(మొదటి పేజీ తరువాయి)

ఇప్పటివరకూ రాష్ట్రంలో కనీసం ఒక్కసారి కూడా ప్రధాని పర్యటించకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి. మణిపూర్‌పై కేంద్ర ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరిని ఇది తేటతెల్లం చేస్తున్నదని ఆరోపిస్తున్నాయి. మిలిటెంట్లు బందీలుగా పట్టుకుపోయిన ఆరుగురు మైతీలు మృతదేహాలుగా నదిలో తేలడంతో మణిపూర్‌లో మళ్లీ తీవ్ర ఉద్రిక్తతలు చోటు చేసుకున్నాయి. ఆగ్రహంతో ఉన్న బాధితులు శనివారం మంత్రులు, ఎమ్మెల్యేల ఇళ్లు, ఆస్తులపై దాడి చేశాయి. ఒక మూక తీవ్ర ఆగ్రహంతో ముఖ్యమంత్రి బీరేన్ సింగ్, మంత్రులు సపం రంజన్, ఎల్ సుసీంద్రో సింగ్, వై కఖేంచంద్‌లతో పాటు బీజేపీ ఎమ్మెల్యేలు సపమ్ కుంజాకెసోర్, జోయ్‌కిషన్ సింగ్, మరికొందరి ప్రజాప్రతినిధుల ఇళ్లపై దాడులు చేశారు. ప్రభుత్వం ముందు జాగ్రత్త చర్యగా ఇంఫాల్‌లో నిరవధిక కర్ఫ్యూను విధించింది. ఏడు జిల్లాల్లో మొబైల్ సర్వీస్‌లు, ఇంటర్నెట్‌ను నిలిపివేసింది. పలువురు మంత్రులు, ఎమ్మెల్యేలు రాజీనామా చేసే యోచనలో ఉన్నట్టు తెలిసింది. టీ రబీంద్రో, టీహెచ్ రాధేశ్యామ్, పావోనమ్ బ్రాజెన్‌లు రాజీనామా చేస్తారని ప్రచారం జరుగుతున్నది. అలాగే తనతో పాటు మిగిలిన కాంగ్రెస్ ఎమ్మెల్యేలు కూడా రాజీనామా చేస్తారని ఆ పార్టీ ఎమ్మెల్యే కీషామ్ మేఘచంద్ర ఆదివారం తెలిపారు.ఆరుగురిని హతమార్చిన నిందితులను 24 గంటల్లో పట్టుకోవాలని ఆందోళనకారులు ప్రభుత్వాన్ని హెచ్చరించారు. తమకు న్యాయం జరిగే వరకు నిరసనను విరమించబోమని స్పష్టం చేశారు. మిలిటెంట్లపై తక్షణం మిలటరీ చర్య చేపట్టాలని కో–ఆర్డినేటింగ్ కమిటీ ఆన్ మణిపూర్ ఇంటిగ్రిటీ (సీఓసీఓఎంఐ) డిమాండ్ చేసింది. అలాగే బాధిత ప్రాంతాల్లో భద్రతా, ప్రత్యేక బలగాలను ఉపసంహరించాలని కోరింది. కాగా, కేంద్రం ప్రకటించిన ఆరు కల్లోలిత ప్రాంతాల్లో అమలు చేస్తున్న ఆర్మ్‌డ్ స్పెషల్ ఫోర్సెస్ చట్టాన్ని ఉపసంహరించాలని రాష్ట్ర ప్రభుత్వం నామమాత్రంగా విజ్ఞప్తి చేసింది. కాగా, మణిపూర్‌లో హింసపై కేంద్ర మంత్రి అమిత్ షా ఢిల్లీలో ఉన్నతాధికారులతో సమీక్ష జరిపారు. ఎన్నికల సందర్భంగా మహారాష్ట్రలో నిర్వహించాల్సిన సభలను ఆయన రద్దు చేసుకున్నారు. ఉద్దేశపూర్వకంగానే అధికార బీజేపీ మణిపూర్‌లో హింసాత్మక పరిస్థితులకు ఆజ్యం పోస్తున్నదని కాంగ్రెస్ చీఫ్ మల్లికార్జున ఖర్గే ఆరోపించారు. 'గత ఏడాది మే నుంచి మణిపూర్ రాష్ట్రం ఊహించని బాధను అనుభవిస్తున్నది. రాష్ట్రంలోని పరిస్థితులకు పూర్తి బాధ్యత వహించి చక్కదిద్దాల్సిన ప్రభుత్వం విద్వేష, విభజన రాజకీయాలతో ఉద్దేశపూర్వకంగానే రాష్ట్రంలో హింసను రావణకాష్టంలా రగిలిస్తున్నది' అని ఎక్స్‌లో విమర్శించారు

# గురుకులాల్లో మృత్యుఘోష

హైదరాబాద్: గురుకులాల్లో విద్యార్థులు వరుసగా ప్రాణాలు కోల్పోతున్నా ప్రభుత్వం మొద్దు నిద్ర వీడడం లేదని మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత టి. హరీశ్‌రావు ధ్వజమెత్తారు. 11 నెలల కాంగ్రెస్ పాలనలో 42 మంది విద్యార్థులు ప్రాణాలు కోల్పోయారని, ఇవి ముమ్మాటికీ ప్రభుత్వ హత్యలేనని ఒక ప్రకటనలో ఆరోపించారు. సంగారెడ్డి జిల్లా బీసీ బాలికల గురుకుల పాఠశాలలో శనివారం మరో విద్యార్థిని ఆత్మహత్య చేసుకోవడం కలచివేసిందని అన్నారు. ఎంతో భవిష్యత్తు ఉన్న విద్యార్థులు అర్థాంతరంగా ప్రాణాలు కోల్పోతుంటే, వారిని కాపాడాల్సిన ప్రభు త్వం చోద్యం చూడడం శోచనీయమని విమర్శించా రు. వాంకిడిలోని గురుకుల పాఠశాల విద్యార్థిని గత 17 రోజులుగా నిమ్స్‌లో వెంటిలేటర్‌పై కొట్టుమిట్టాడుతున్నదని, బాసరలో ట్రిపుల్ ఐటీ విద్యార్థిని బలవన్మరణానికి కారణం ఎవర ని ప్రశ్నించారు. గత 11 నెల ల్లో సగటున నెలకు ముగ్గురు విద్యార్థులు ప్రాణాలు కోల్పోయారని తెలిపారు. బీఆర్ఎస్ పాలనలో దేశానికి రోల్ మోడల్‌గా నిలిచిన గురుకులాలు, కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యంతో రోజురోజుకు దిగజారిపోతున్నా యని అన్నారు. విద్యార్థుల మరణాలకు ప్రభుత్వం బాధ్యత వహించి, మృతుల కుటుంబాలకు రూ.10 లక్షల ఎక్స్‌గ్రేషియా ప్రకటించాలని డిమాండ్ చేశారు. విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దే గురుకులాలు నరకకూపాలుగా మారాయని ధ్వజమెత్తారు.



# 67.72 లక్షల ఇళ్లలో సర్వే పూర్తి

## 58.3 శాతం పూర్తయిన ఇంటింటి కుటుంబ సర్వే

## 87.1 శాతంతో మొదటి స్థానంలో ములుగు జిల్లా

## 38.3%తో చిట్ట చివరన గ్రేటర్ హైదరాబాద్



హైదరాబాద్: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే ఇప్పటివరకు 58.3 శాతం పూర్తయింది. ఈ నెల 6వ తేదీన సర్వే ప్రారంభం కాగా... తొలి మూడు రోజులు ఇళ్ల గుర్తింపు, స్టికర్లు అంటించే కార్యక్రమం నిర్వహించారు. 9వ తేదీ నుంచి కుటుంబాల వివరాలు సేకరించి నమోదుచేసే ప్రక్రియ ప్రారంభించారు. రాష్ట్రవ్యాప్తంగా 1,16,14,349 ఇళ్లను గుర్తించగా, ఆదివారం సాయంత్రానికి 67,72,246 ఇళ్లలో సర్వే ప్రక్రియను పూర్తి చేశారు. ఈ సర్వేలో 87,807 మంది ఎన్యుమరేటర్లు, 8,788 మంది పర్యవేక్షకులు పాల్గొంటున్నారు.

**సర్వేలో కీలకాంశాలు..**

- సర్వేలో భాగంగా గుర్తించిన మొత్తం ఇళ్లు: 1,16,14,349. ఇందులో గ్రామీణ ప్రాంతంలో 64,41,183, పట్టణ ప్రాంతంలో 51,73,166 ఇళ్లు ఉన్నాయి.
- రాష్ట్రాన్ని 92,901 బ్లాకులుగా విభజించారు. ఇందులో గ్రామీణ ప్రాంతంలో 52,493, పట్టణ ప్రాంతంలో 40,408 బ్లాకులున్నాయి.
- సర్వేలో 87,807 మంది ఎన్యుమరేటర్లు పాల్గొంటున్నారు. గ్రామీణ ప్రాంతంలో 47,561 మంది, పట్టణ ప్రాంతంలో 40,246 మంది ప్రజల వివరాలు సేకరిస్తున్నారు.
- సర్వే తీరును సమన్వయం చేసేందుకు 8,788 మంది పర్యవేక్షకులను ప్రభుత్వం నియమించింది. ఇందులో 4,947 మంది గ్రామాల్లో, 3,841 మంది పట్టణ ప్రాంతంలో ఉన్నారు.
- ఆదివారం నాటికి ములుగు జిల్లాలో అత్యధికంగా 87.1 శాతం సర్వే పూర్తయింది. ఆ తర్వాత స్థానంలో నల్లగొండ జిల్లా 81.4 శాతం, జనగామ 77.6 శాతం, మంచిర్యాల 74.8 శాతం, పెద్దపల్లి జిల్లాలో 74.3 శాతం సర్వే పూర్తయింది. అత్యధిక జనసాంద్రత ఉన్న గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో మాత్రం ఇప్పటివరకు 38.3 శాతం మాత్రమే పూర్తయినట్లు అధికార వర్గాలు తెలిపాయి.

# గ్రీన్ హైడ్రోజన్.. కొత్త విజన్!

హైదరాబాద్: రాష్ట్రంలో గ్రీన్ హైడ్రోజన్, అనుబంధ ఉత్పత్తుల (డెరివేటివ్స్) పరిశ్రమలను ప్రోత్సహించేందుకు ప్రభుత్వం భారీ రాయితీలు, ప్రోత్సాహకాలను ప్రకటించబోతోంది. ఈ మేరకు త్వరలో తెలంగాణ రెన్యూవబుల్ ఎనర్జీ పాలసీ%-%2024ను రూపొందించింది. స్వచ్ఛమైన ఇంధనంగా ప్రాచుర్యంలోకి వచ్చిన గ్రీన్ హైడ్రోజన్‌ను రవాణా (హైడ్రోజన్ సెల్ ఆధారిత వాహనాలు)తోపాటు ఎరువులు, రసాయనాల తయారీ, ఇతర కర్మాగారాల్లో ఇంధనంగా ప్రోత్సహించడం ద్వారా 'నెట్ జీరో'ఉద్గారాల ఆర్థిక వ్యవస్థగా రాష్ట్రాన్ని తీర్చిదిద్దడానికి ప్రణాళికలు సిద్ధం చేస్తోంది.



**కర్బన ఉద్గారాల తగ్గింపు లక్ష్యంలో భాగంగా..**

భూతాపాన్ని నియంత్రించేందుకు ప్రపంచవ్యాప్తంగా కర్బన ఉద్గారాలను తగ్గించాలన్న చర్చ చాలాకాలం నుంచి సాగుతోంది. ఈ క్రమంలో శిలాజ ఇంధనాలకు బదులుగా కాలుష్య రహిత 'గ్రీన్ హైడ్రోజన్'ను ఇంధనంగా వినియోగించాలనే ప్రతిపాదనలు ఉన్నాయి. కేంద్ర ప్రభుత్వం 2022 ఫిబ్రవరిలో ప్రకటించిన నేషనల్ హైడ్రోజన్ మిషన్‌లో 2030 నాటికి దేశంలో ఏటా 5 మిలియన్ టన్నుల గ్రీన్ హైడ్రోజన్‌ను ఉత్పత్తి చేయాలని లక్ష్యంగా నిర్దేశించుకుంది. ఇందుకు అనుగుణంగా రాష్ట్రంలో గ్రీన్ హైడ్రోజన్ తయారీ, డెరివేటివ్స్ వినియోగాన్ని పెద్ద ఎత్తున ప్రోత్సహించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. గ్రీన్ హైడ్రోజన్ నుంచి ఉత్పత్తి చేసే గ్రీన్ అమోనియా, గ్రీన్ మిథనాల్ ఇంధనాలనే డెరివేటివ్స్‌గా పరిగణిస్తారు.

**పరికరాలపై 25% పెట్టుబడి రాయితీ!**

ఎలక్ట్రోలైజర్ ఆధారిత గ్రీన్ హైడ్రోజన్ ప్రాజెక్టులకు.. ప్రతి మెగావాట్ /1,400 టీపీఏకు గరిష్టంగా రూ.కోటి చొప్పున ఎలక్ట్రోలైజర్ పరికరాలు, ప్లాంట్ వ్యయంలో 25శాతం వరకు రాయితీని అందిస్తారు. కనీసం150 కేటీపీఏ సామర్థ్యముండే హైడ్రోజన్ ప్లాంట్లకే సబ్సిడీ ఇవ్వనున్నారు. ఇక గ్రీన్ హైడ్రోజన్ ప్లాంట్లలో వినియోగించే ఎలక్ట్రోలైజర్ పరికరాల తయారీ ప్రాజెక్టులకూ పెట్టుబడి వ్యయంలో 25శాతం వరకు రాయితీ అందిస్తారు. కనీసం 500 మెగావాట్ల సామర్థ్యం కలిగిన తొలి 5 ప్లాంట్లకే ఇది వర్తిస్తుంది. గ్రీన్ హైడ్రోజన్ రీఫ్యూయలింగ్ స్టేషన్ల ఏర్పాటుకు కూడా పెట్టుబడి వ్యయంలో 25శాతం రాయితీ అందిస్తారు. తొలి 10 యూనిట్లకు మాత్రమే వర్తిస్తుంది. వీటికి అవసరమైన పరికరాల కొనుగోళ్లపై పూర్తి ఎస్‌జీఎస్టీని రీయింబర్స్ చేస్తారు.

# 'మూసీ బాధితుల ఆక్రందనలు ఇప్పుడు గుర్తొచ్చాయా?'

%హైదరాబాద్: తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి రక్షణ కవచంగా కమలదళం వ్యవహరిస్తుందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. దోస్తును కాపాడేందుకు చీకటి రాజకీయం చేస్తున్నారని విమర్శించారు. ఈ మేరకు కేటీఆర్ ఆదివారం 'ఎక్స్' వేదికగా కాంగ్రెస్–బీజేపీలపై మండిపడ్డారు.' వారెవా తోడు దొంగల నాటకం. కిషన్ రెడ్డి గారూ.. ఇప్పుడు మూసీ బాధితుల ఆక్రందనలు గుర్తొచ్చాయా?,లగచర్ల ఘటన డైవర్షన్ కోసం కాదా మీ మూసీ నిద్ర?,హైడ్రాను మొదట స్వాగతించింది మీరైతే..బుల్డోజర్ లను అడ్డుకుంటామన్నది మేము!,రేవంత్‌ను మొదటి అభినందించింది మీరైతే.. మూసీ బాధితులకు భరోసానిచ్చింది మేము. అకస్మాత్తుగా మూసీ బాధితులు గుర్తుకు రావడానికి వెనుకున్న మతలబేంటి?, ఎవరిని కాపాడటం కోసం? ఎవరిని ముంచడం కోసం? మరెవరిని వంచించడం కోసం? ,రేవంత్‌ను కాపాడటం కోసమే ఈ డైవర్షన్ డ్రామాలు. లగచర్ల రైతులకు తెలంగాణ బీజేపీ పంగానామాలు.. మీ పొలి'ట్రిక్స్' ను గమనిస్తోంది తెలంగాణ..ఆట కట్టిస్తుంది సరైన వేళ' అంటూ ట్వీట్ చేశారు.



# అందుకే బీజేపీ నేతలు భయపడుతున్నారు: టీపీసీసీ చీఫ్



హైదరాబాద్: గుజరాత్‌కు తెలంగాణ పోటీ వస్తుందని బీజేపీ నేతలు భయపడుతున్నారని టీపీసీసీ చీఫ్ మహేష్‌కుమార్ గౌడ్ వ్యాఖ్యానించారు. ఆదివారం ఆయన గాంధీ భవన్‌లో మీడియా సమావేశంలో మాట్లాడుతూ, తెలంగాణ అభివృద్ధి కాకూడదన్నది బీజేపీ నేతల ఉద్దేశంగా ఉందన్నారు. గుజరాత్ గులామ్‌లా ఎందుకు వ్యవహరిస్తున్నారు. మూసీ సుందరీకరణను ఎందుకు అడ్డుకుంటున్నారు?. క్షేత్రస్థాయికి వెళ్లి వాస్తవాలను పశీలించండి" అని మహేష్‌కుమార్ గౌడ్ హితవు పలికారు.మూసీ ప్రాజెక్టు ఆపేందుకు బీజేపీ, బీఆర్ఎస్ కుమ్మక్కై ఆపేందుకు కుట్ర చేస్తున్నారు. కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి ఫోటో షూట్ కోసం మూసీ నిద్ర చేశారు. బస చేసే ముందు ఆ ప్రాంతంలో దోమల, ఈగల మందు కొట్టారు. మూడు నెలలు అక్కడ ఉంటే ప్రజల అవస్థలు తెలుస్తాయి. మూసీ పక్కన మూడు నెలల బస చేయండి అని మా సీఎం సవాల్.. నేను కూడా వస్తాను. మీరు నేను ఇద్దరం కలసి మూడు నెలలు అక్కడ బస చేద్దాం రండి. అక్కడి ప్రజలు అనారోగ్యాల పాలవుతున్నారు.బీఆర్ఎస్ గ్రాఫ్ పడిన ప్రతీ సారి కిషన్‌రెడ్డి బయటకి వస్తాడు. బీఆర్ఎస్‌ను ప్రొటెక్ట్ చేయడానికి కిషన్ రెడ్డి ప్రయత్నం చేస్తున్నాడు. ఒక్కరోజు నిద్ర చేసి ఏం సాధించారు?. తెలంగాణ అభివృద్ధికి అందుకు అడ్డుపడుతున్నారు. సబర్మతి రివర్ ఫ్రంట్‌కి ఒక న్యాయం.. మూసీ రివర్‌కి ఒక న్యాయమా?. మూసీ నిర్వాసితులకు డబుల్ బెడ్ రూమ్ ఇచ్చి ఆదుకుంటాం. వారి పిల్లలకు విద్యావకాశాలు కల్పిస్తున్నాం. గుజరాత్ గులామ్‌లా ఎందుకు వ్యవహరిస్తున్నారు. ప్రపంచంతో తెలంగాణ పోటీ పడుతుందనగానే వీళ్లకు భయం పట్టుకుంది.ఒక్కరోజు నిద్రతో అక్కడి ప్రజల అవస్థలు ఏం తెలుసుకున్నారో చెప్పండి. డీపీఆర్ వచ్చాక ఎక్కడ రిటర్నింగ్ వాల్ కట్టలో తెలుస్తుంది. ఎవరికి అన్యాయం జరగకుండా చూసుకునే బాధ్యత మా ప్రభుత్వానిది. పదేళ్లు తెలంగాణ అభివృద్ధి కుంటూ పడింది. అభివృద్ధిలో తెలంగాణ మార్పు చూస్తారు. తెలంగాణ రైజింగ్‌గా ముందుకు వెళ్తుంది. మూసీ ప్రక్షాళన చేసి తీరుతాం. కిషన్‌రెడ్డి కాళ్లకు సాక్సులు వేసుకొని నిద్రపోయారు.

# హైపర్ సోనిక్ పరీక్ష సక్సెస్

న్యూఢిల్లీ: భారత సైనిక దళాల్లో మరో కీలక అస్త్రం చేరింది. ఒడిశా తీరంలోని ఏపీజే అబ్దుల్ కలాం దీవిలో దీర్ఘశ్రేణి హైపర్‌సోనిక్ క్షిపణిని విజయంతంగా పరీక్షించారు. గగనతల రక్షణ వ్యవస్థలకు చిక్కకుండా అత్యధిక వేగంతో దూసుకెళ్లి, శత్రువుల స్థావరాలను ధ్వంసం చేయడం ఈ క్షిపణి ప్రత్యేకత. ప్రపంచవ్యాప్తంగా ఈ తరహా మిస్సైల్ కలిగి ఉన్న అతికొద్ది దేశాల జాబితాలో భారత్ చేరింది.%ఈ పరీక్షను చరిత్రాత్మక ఘట్టంగా రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అభివర్ణించారు. క్రిటికల్, అడ్వాన్స్‌డ్ మిలటకీ టెక్నాలజీ కలిగిన దేశాల సరసన చేరామంటూ హర్షం వ్యక్తంచేశారు. అత్యాధునిక ఆయుధాలు సమకూర్చుకునే విషయంలో కీలక మైలురాయిని అధిగమించామని పేర్కొంటూ ఆయన 'ఎక్స్'లో పోస్టుచేశారు. అద్భుతమైన ఘనత సాధించామని ఉద్ఘాటించారు. డీఆర్‌డీఓతోపాటు సైనిక దళాలకు ఆయన అభినందనలు తెలియజేశారు.? దీర్ఘశ్రేణి హైపర్‌సోనిక్ క్షిపణిని హైదరాబాద్‌లోని డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం మిస్సైల్ కాంప్లెక్స్‌లో దేశీయ పరిజ్ఞానంతో అభివృద్ధి చేశారు. రక్షణ పరిశోధన, అభివృద్ధి సంస్థ(డీఆర్‌డీఓ)తోపాటు పలు ప్రభుత్వం, ప్రైవేట్ రంగ సంస్థలు సహకారం అందించాయి. ఇది వివిధ రకాల పేలోడ్స్‌ను 1,500 కిలోమీటర్లకు పైగా దూరానికి మోసుకెళ్లగలదు. ప్రయాణం మధ్యలో దిశను మార్చుకోగలదు.

సాధారణంగా హైపర్‌సానిక్ మిస్సైల్స్ పేలుడు పదార్థాలు లేదా అణు వార్‌హెడ్లను మోసుకెళ్తాయి. ధ్వని వేగం కంటే ఐదు రెట్లు అధిక వేగంతో దూసుకెళ్తాయి. అంటే గంటకు 1,220 కిలోమీటర్ల వేగంతో ప్రయాణిస్తాయి.

# మోదీ నాయకత్వాన.. ప్రగతి పథంలో భారత్

**5 ట్రిలియన్ల ఆర్థిక శక్తిగా ఎదగాలంటే ఎన్డీయే ప్రభుత్వమే ఉండాలి: పవన్**

**నా పిల్లలతో మరాఠీలోనే మాట్లాడతా.. ఆ భాషపై గౌరవంతోనే నేర్చుకున్నా**

**హైదరాబాద్ నుంచి వచ్చినవారు మన సంస్కృతిని అగౌరవపరుస్తున్నారు**

**సనాతన ధర్మంపై దాడిచేస్తే ఊరుకోను.. కచ్చితంగా పోరాడతా: డిప్యూటీ సీఎం పవన్**

**మహాయుతి అభ్యర్థుల తరపున రెండో రోజూ ప్రచారం**

అమరావతి: మోదీ నాయకత్వంలోని ఎన్డీయే ప్రభుత్వం దేశాన్ని ప్రగతి పథాన తీసుకెళ్తోందని జనసేన అధినేత, ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు. సుస్థిర పాలన, సమగ్ర అభివృద్ధితోనే బలమైన ఆర్థిక వ్యవస్థ సాధ్యమని చెప్పారు. భారత్ ఐదు ట్రిలియన్ డాలర్ల ఆర్థిక శక్తిగా ఎదగాలంటే కేంద్రంలో ఎన్డీయే ప్రభుత్వం, మహారాష్ట్ర మహాయుతి సర్కారు ఉండాలని ఆకాంక్షించారు. మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో మహాయుతి కూటమి అభ్యర్థుల తరపున ఆదివారం వరుసగా రెండో రోజూ ఆయన ప్రచారం నిర్వహించారు. చంద్రాపూర్ జిల్లా పరిధిలోని బల్లార్‌పూర్, పుణే కంటోన్మెంట్, చంద్రాపూర్ నియోజకవర్గాల్లో భారీ ర్యాలీ, బహిరంగ సభల్లో ప్రసంగించారు. బల్లార్‌పూర్ మినీ భారతదేశంలాంటిదని, ఇక్కడ అన్ని ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజలు, రకరకాల భాషలు మాట్లాడే ప్రజలు కలిసికట్టుగా ఉంటారన్నారు. మన బతుకమ్మ, మన సమ్మక్క సారక్క జాతరను ఈ నేలపై జరుపుకొంటారని చెప్పారు. కానీ హైదరాబాద్ పాతబస్తీ నుంచి వచ్చిన కొందరు సమ్మక్క సారక్కను, బతుకమ్మను అపహాస్యం చేస్తున్నారని.. భారతీయ సంస్కృతిని, పండుగలను విమర్శిస్తున్నారని దుయ్యబట్టారు.

సనాతన ధర్మాన్ని అగౌరవపరిచేవారికి.. ఆ ధర్మాన్ని అవలంబించేవారు బుద్ధి చెబుతారని హెచ్చరించారు. అన్ని మతాలను సమానంగా చూసే సనాతన ధర్మంపై దాడి జరిగితే చూస్తూ ఊరుకోనని.. కచ్చితంగా బయటకు వచ్చి తన వంతు పోరాటం చేస్తానని ప్రకటించారు. జనసేన ఏర్పాటు వెనుక మహారాష్ట్రకు చెందిన మహనీయుల స్ఫూర్తి ఉందని.. తనకు స్ఫూర్తినిచ్చిన వారిలో ఛత్రపతి శివాజీ, బాలాసాహెబ్ ఠాక్రే ఉన్నారని తెలిపారు. ఆదివారం ఠాక్రే వర్ధంతిని పురస్కరించుకుని ఆయన ఘన నివాళులు అర్పించారు. శివసేన, జనసేన రెండూ సనాతన ధర్మ పరిరక్షణ కోసం పని చేసేవేనని పవన్ చెప్పారు. తన ఇద్దరు పిల్లలతో మరాఠీలోనే మాట్లాడతానన్నారు. ఈ భాషపై గౌరవంతోనే మరాఠీ నేర్చుకున్నానని అన్నారు.

## ఎడిటోరియల్



# కులగణన కొత్త రాజకీయ ట్రెండ్

### ఆర్థిక స్థితిని వదిలి కులాల కుంపట్లు
### ఇదే బాటలో ప్రశాంత్ కిశోర్ అడుగులు

అన్ని పార్టీలు కులగణనే ఆధారం చేసుకుని రాజకీయాలు నెరపుతున్నాయి. దేశంలో కులాల కుంపట్లు రగిల్చి రాజకీయం చేయాలన్నదే అన్ని పార్టీల ఆలోచన. ఈ విషయంలో బిజెపి మాత్రమే దీనిని వ్యతిరేకిస్తున్నారు. కులాల చిచ్చుతో దేశంలో ఐక్యత దెబ్బతింటుందని బిజెపి హెచ్చరి స్తున్నది. అయినా ఇప్పుడు కులాల ఆధారంగా వారి జీవనస్థితిగతులను, ఆర్థిక స్థితిగుతులను లెక్క వేయలేం. నిజానికి ఆర్థిక స్థితిగతులు ఆధారంగాగణన జరగాలి. పేదలు, అత్యంత పేదలను గుర్తించాలి. అలా గుర్తించి వారిని పైకి తీసుకుని వచ్చేలా ప్రణాళికలు చేయాలి. కానీ ఏ రాజకీయ పార్టీ ఇందుకు సిద్ధంగా లేదు. ఇలా చేస్తే ఓట్లు రావని వారి గట్టి నమ్మకం. అందుకే కాంగ్రెస్ కులగణనపై ఆధారపడి రాజకీయాలు చేస్తోంది. నితీశ్ కుమార్ కూడా ఇదే మూసధోరణిలో పోతున్నారు. కులగణను చేపట్టాలని ఆయన ఇంతకు ముందే నిర్ణయించారు. కొత్తగా జన్ సురాజ్ పార్టీ ప్రకటించిన ప్రశాంత్ కిశోర్ కూడా దీనినే నమ్ముకున్నారు. పార్టీ వ్యవస్థాగత నిర్మాణంలోనూ, రేపు ప్రభుత్వంలోనూ ఆయా కులాల జనాభా దామాషా ప్రాతిపదికన పదవుల పంపకాలు ఉంటాయని, ఇటీవలి కులగణనను అందుకు ఆధారంగా చేసుకుంటామని ఆయన ప్రకటించాడు. ప్రజాకర్షణవ్యాఖ్యలు, మిగతాపక్షాలపై విమర్శలను అటుంచితే, పార్టీ నిర్మాణం, ఎమ్మెల్యేలు, ఎంపీలు తదితర ప్రజాప్రతినిధుల ఎంపిక పక్రియల విషయంలో 'జన్ సురాజ్' అనుసరించ బోయే విధానం భిన్నంగా ఉంటుందని ప్రకటించారు. అమెరికా తరహాలో ఆర్నెల్లముందే అభ్యర్థులను

ఎంపిక చేయడం, నెగ్గినవారు నచ్చకపోతే వెనక్కురమ్మనడం వంటి ఆసక్తికరమైన ప్రతిపాదనలున్నాయి. కమ్యూనిస్టులనుంచి ఆరెస్సెస్ కార్యకర్తలవరకూ అందరూ తనవారేనంటూ, గాంధీ, అంబేడ్కర్ ప్రవచించిన మానవత్వమే తన పార్టీ ఐడియాలజీ అనీ ఆయన చెప్పుకున్నాడు. తాను పదవులకు దూరంగా ఉండటం, పార్టీ అత్యున్నతస్థానాలకు దళితులు, ఓబీసీలు, మైనారిటీలు ఇత్యాది వర్గాలు నాయకత్వం వహించడం, వంటి నిర్ణయాలు ప్రకటించారు. ఇలాంటి విధానాలన్నీ అట్టడుగుస్థాయిలో జరగడం వంటివి మాటలకు మాత్రమే పరిమితమా, రేపు ఆచరణలో కనిపిస్తాయా అన్నది వేరే విషయం. ఎందుకంటే దళితుడిని ముఖ్యమంత్రి చేస్తానని ఉద్యమ సమయంలో ప్రకటించి, ప్రజలను మోసం చేసిన కెసిఆర్‌ను చూశాం. అలా దళితులు, అణగారిన వర్గాలను ఆకట్టుకునే క్రమంలో తాయిలాలు ఇస్తున్నారు. ఇప్పుడు కులగణన కూడా ఇలాంటిదే. దీనిని చేపట్టి ఏం చేస్తారన్నది చెప్పడం లేదు. మహాత్ముడు తొలి సత్యాగ్రహాన్ని ఆరంభించిన చంపారణ్‌నుంచి ప్రశాంత్ కిశోర్ రెండేళ్ళక్రితం తన పాదయాత్ర మొదలుపెట్టి, మూడువేల కిలోమీటర్ల ప్రయాణంలో ప్రజలతో మమేకం కావడమే కాక, పార్టీకి పునాదులు కూడా వేసుకున్నాడు. ప్రధానంగా వ్యవసాయ, భూసంస్కరణలకు కూడా హామీ ఇచ్చారు. ఇదంతా ఓట్ల రాజకీయమన్నది వేరుగా చెప్పిల్సిన పనిలేదు. రాష్ట్రం నుంచి బ్యాంకులకు సమకూరుతున్నదానిలో నాలుగోవంతు మాత్రమే తిరిగి రుణంగా అందుతున్న తీరును మార్చి, రెట్టింపు వ్యాపార, వ్యవసాయ రుణాలు తేగలనని కొన్ని లెక్కలు చూపారు. ఇది సహజంగానే కొందరికి బాగా నచ్చడంతో కరెక్ట్ అని అంటున్నారు. ఇప్పటికైతే ఆయన చుట్టూచేరిన వారు కూడా దీనిని నమ్ముతున్నారు. దశాబ్దాలుగా వెనుకబడిన బిహార్‌ను ఒకటిరెండు దశాబ్దాల్లో ఉద్ధరించడానికి జన్‌సురాజ్ పార్టీకి నిర్దిష్టమైన ఆచరణమార్గాలు ఉన్నాయని నమ్మ బలుకుతున్నారు. అయితే ఏ రాష్ట్రంలో అయినా ఉన్న పార్టీల మీద కొంత అసంతృప్తి, వ్యతిరేకత ఉంటుంది. అలా బీహార్‌లోనూ పరిస్థితులు ఉన్నాయి. అయితే పికె అధికారంలోకి రావడం అంత సులువు అని చెప్పడానికి లేదు.



# మోడీ తిరోగమన నిర్ణయాలు!

దేశంలో తిరోగమన రాజకీయాలను మోడీ పట్టించుకోవడం లేదు. మోడీ గురివింద సామెతలా..తన తప్పులను పక్కన పెట్టి ఎదుటి పక్షాలను విమర్శిస్తూ పోతున్నారు. బిజెపి అధికారంలోకి వచ్చి పదేళ్లు దాటినా పెద్దగా ఉపయోగం లేకుండా పోయింది. ప్రజలను విడిచి పాలన సాగిస్తున్న ఏకైక పార్టీకి మోడీ నాయకత్వం వహిస్తున్నారు. అయితే తమకుతాము బ్రహ్మాండంగా పనిచేస్తున్నామని, మంచి పాలన అందిస్తున్నామని చంకలు గుద్దుకుంటున్నారు. ధరల పెరుగుదుల, రూపాయి విలువ పడిపోవడం, పెట్రో ధరలు పెరగడం, బంగారం ధరలు పెరగడం, సిమెంట్ ధరలు పెరగడం, కూరగాయల ధరలు పెరగడం, నిత్యాసవర ధరలు పెరగడం, ఇళ్ల నిర్మాణాలు అందుబాటులో లేకపోవడం వంటివన్నీ మోడీ సాధించిన విజయాలుగా చెప్పుకోవాలి. ఇవన్నీ మరచి తెలంగాణలో రుణమాఫీ కాలేదని ఆరోపణలు చేయడం దారుణం కాక మరోటి కాదు. కరోనాలో లక్షల మంది చనిపోతే పట్టించుకోని దౌర్భాగ్యం చూశాం. చనిపో యిన కుటుంబాల లెక్కలను తక్కువ చేసిన వైనం చూశాం. మోడీ నిర్లక్ష్యం కారణంగా నిరుద్యోగం పెరుగు తోంది. పరిశ్రమలు మూతపడుతున్నాయి. ఉన్న పరిశ్రమలను తెగనమ్ముతున్నారు. రూపాయి విలువ పడి పోవడంతో అంతర్జాతీయంగా మారకం ధరలు పెరిగాయి. వంటనూనెల ధరలు పెరుగుతున్నా పట్టించు కోవడం లేదు. ఇలా చెప్పుకుంటూ పోతే అనేక సమ్యలే తప్ప పరిష్కార మార్గాలు కనపించడం లేదు. అందుకే మోడీ పట్ల ప్రజల్లో విశ్వాసం సన్నగిల్లుతోంది. ఏదో చేస్తార్న భ్రమలు తొలగిపోతున్నాయి. పదేళ్లలో చేయలేని వారు మరో ఐదేళ్లలో చేస్తారన్న ఆశలు లేవు. గ్రామీణ ఆర్థిక వ్యవస్థ కుదేలవుతోంది. జిఎస్టీ భారం అంతా ఇంతా అని చెప్పడానికి లేదు. కాబూలీవాలా లాగా నెలకు ఎంత జిఎస్టీ వసూళ్లు పెరిగాయన్న లెక్కలు చూసుకుని మురిసి పోతున్నారు. జిఎస్టీ భారం తలకు మించి కావడంతో దానిని కట్టకుండా ఎగవేద్దామన్న ధోరణిలో వ్యాపారాలు సాగుతున్నాయి. అందుకే ఏదైనా వస్తువుతు కొనుగోలు చేస్తే జిఎస్టీతోనా...లేకుండానా అని వ్యాపారులు అడుగుతున్నారు. దీనిని గుర్తించకుండా గుడ్డిగా జిఎస్టీ అమలు చేస్తున్న తీరు ఆక్షేపణీయం. అందుకే మోడీ ఏకపక్ష నిర్ణయాలు, నిరంకుశ విధానాల కారనంగా ప్రజలు ప్రత్యమ్నాయం గురించి ఆలోచన చేస్తున్నారు. ఈ క్రమంలో కాంగ్రెస్ మళ్లీ పుంజుకుంటోంది. మొన్నటి సార్వత్రిక ఎన్నికల్లో బిజెపికి 240 సీట్లు మాత్రమే ఇవ్వడం వెనక ప్రజల్లో ఉన్న ఆగ్రహావేశాలు గుర్తించడం లేదు. ఇప్పుడు హర్యానా,కాశ్మీర్‌లలో కూడా బిజెపి వ్యతిరేకత కానవస్తోంది. బీహార్‌లో కందువాలు మారుస్తున్న నితీశ్ కుమార్ తీరుపైనా వ్యతిరేకత పెరుగుతోంది. మహారాష్ట్రలోనూ వ్యతిరేక పవనాలు వీస్తున్నాయి. ప్రజలు హిందుత్వ ఒక్కటే కోరుకోవడం లేదు. దానితో పాటు బతకాడానికి అవసరమైన పరిస్థితులు కావాలని చూస్తున్నారు. అవన్నీ లేనప్పుడు హిందుత్వ అన్నం పెట్టదని పాలకులు గుర్తించాలి. ఇవన్నీ ఆసరాగా చేసుకుని విపక్షాలు ఏకమవుతున్నాయి. అలాగే ఒక్కో రాష్ట్రంలో ఉన్న పార్టీలకు తోడు కొత్త పార్టీలు పుట్టుకుని వస్తున్నాయి. బీహారా రాజకీయాలను తీసుకుంటే అక్కడ నితీశ్‌తో కలసి అధికారంలో ఉన్న బిజెపి పెద్దగా ఏమీ చేయలేకపోతున్నది. దీంతో ప్రశాంత్ కిశోర్ కొత్త పార్టీతో ఆశలు కల్పిస్తున్నారు. ప్రచారకర్తగా, సలహాదారుగా ఉన్న ప్రశాంత్ కిశోర్ ఒక రాజకీయపార్టీని ఆరంభించి బిహార్ ఎన్నికల బరిలోకి దిగారు. ఎన్నో రాజకీయపక్షాలను గద్దెనెక్కించిన తాను, ప్రజల హృదయాలను గెలవలేనా? అన్న విశ్వాసం తో అక్టోబర్ 2 గాంధీజయంతినాడు 'జన్ సురాజ్' పార్టీని ప్రకటించారు. వచ్చే ఏడాది బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లో, అన్ని స్థానాల్లోనూ పోటీచేసి, అధికం గెలిచి, అధికారాన్ని కైవసం చేసుకోగలనన్నది ఆయన విశ్వాసం. తనమీదతనకు అంత నమ్మకంతోపాటు, బిహార్ ప్రజలమీద ఆయనకు అంత విశ్వాసం ఉందని

ప్రకటించుకున్నారు. ఇదంతా ఓ రకంగా చెప్పాలంటే నితీశ్, బిజెపి కూటమి వైఫల్యమనే చెప్పాలి. ఇప్పటికే ఉన్న నిషేధాన్ని తొలగించి మద్యాన్ని ప్రవహింపచేస్తానని ఆయన ప్రకటించాడు. అంటే ప్రజలు మద్యాన్ని కోరుకుంటున్నారు కానీ, నిషేధం కాదని గ్రహించాడు. ఓట్ల కోసం ఇలాంటి చౌకబారు ఎత్తుగడలు అందరూ అవలంబిస్తున్నారు. బిహార్‌లో మద్యనిషేధం అమలు మీద భిన్నాభి ప్రాయాలున్నాయి. ముఖ్యమంత్రి నితీష్‌కుమార్ తన నిర్ణయం సూపర్ హిట్ అని ఎలాగూ చెప్పుకుంటారు. మహిళలు నితీశ్‌ఫోటోను ఆరాధిస్తున్నారని, నిరుపేదల కుటుంబాలు బాగుపడి, కాస్తంత దాచుకుంటు న్నాయని ఆయన పార్టీ ప్రచారం చేసుకుంటుంది. ఈ పరిస్థితుల్లో, తాను బిహార్‌లో అధికారంలోకి వచ్చిన పావుగంటలో మద్యనిషేధాన్ని ఎత్తేస్తానని, రాష్ట్రంలో కుప్పకూలిన విద్యారంగాన్ని ఉద్ధరించడానికి ఆ సొమ్మును ఖర్చుచేస్తానని పీకే ప్రకటించారు. మద్యం అమ్మకాలద్వారా వచ్చే రాబడి ఎంత, విద్యారంగాన్ని బాగుచేయడానికి ఐదేళ్ళకాలంలో ఎంతకావాలన్న జమాఖర్చులు ఆయన ప్రజలకు విప్పిచెప్పారు.

బిహార్‌కు రావాల్సిన డబ్బును మోదీ తన గుజరాత్‌కు తరలించుకుపోతున్నాడని, కేంద్రం నుంచి బిహార్‌కు రావాల్సినదాన్ని రాష్ట్రనేతలు సాధించడం లేదని కొన్ని విమర్శలు సైతం పీకే చేశారు. అంటే బీహార్‌కు పెద్దగా కేంద్రం నిధులు ఇవ్వడం లేదన్నది గమనించవచ్చు. అలా ఏ ఇతర రాష్ట్రానికి కూడా పెద్దగా ఖర్చు చేయడం లేదు. తెలంగాణకు దమ్మిడీ ఇవ్వడం లేదు కానీ ఇక్కడి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని విమర్శిస్తున్నారు. కర్నాటకలో అక్రమాలకు పాల్పడి అధికారం కోల్పోయాక ఇప్పుడు అక్కడ మళ్లీ అధికారం కోసం కుత్సిత రాజకీయాలు మొదలు పెట్టారు. ఇలాంటి రాజకీయాలను ప్రజలు ఎంతోకాలం సహించరు. ప్రజలకు మేలు చేయని నిర్ణయాలను స్వాగతించరని మోడీ ద్వయం ఎంత త్వరగా గుర్తిస్తే..దేశానికి అంత మంచిది.


# రాజకీయ సంస్కరణలతోనే సురాజ్యం సాధ్యం

కోట్లాదిమందిని పేదరికం నుంచి విముక్తం చేసామని ప్రధాని మోడీ గత దశాబ్ద కాలంగా పదేపదే ప్రకటి స్తున్నారు. దేశం ఆర్థిక అభివృద్దిలో దూసుకుని పోతోందని అంటున్నారు. కానీ క్షేత్రస్థాయిలో పరిస్థితులు వేరుగా ఉన్నాయి. వీటిని పట్టించుకోవడం లేదు. అంతెందుకు అంత్యోదయ అన్నయోజన కింద సరఫరా చేసే ఉచిత బియ్యం పథకాన్ని వచ్చే డిసెంబర్ వరకు పొడిగించారు. అంటే పేదరికం ఉన్నట్లా లేనట్లా అన్నది గమనించాలి. ధరలు దాడులు చేస్తుంటే.. మధ్యతరగతి వారు కూడా పేదలుగా మారుతున్నారు. ఉప్పులు పప్పులు, బియ్యం ధరలు పెరుగుతున్నా కేంద్ర రాష్ట్రాలు వీటి గురించి పట్టించుకోవడం లేదు. ధరలను అదుపు చేసే ప్రయత్నాలు చేయడం లేదు. ధాన్యం రాశులు కుప్పలుతెప్పలుగా మూలుగుతున్నా బియ్యం ధరలు అదుపు కావడం లేదు. కూరగయాల ధరలు విపరీతంగా పెరిగి పోతున్నాయి. పప్పులు, ఉల్లిగడ్డలు, నూనెల ధరలు కూడా అడ్డూ అదుపులేకుండా పెరుగుతున్నాయి. ధరలను అదుపు చేసే విషయంలో కేంద్రం కనీసంగా అయినా రాష్ట్రాలతో మాట్లాడడం లేదు. ఎంతసేపు రాజకీయాలు, ఎన్నికల గొడవ తప్ప ప్రజల అవస్థలు పట్టడం లేదు. రాజకీయ అవినీతి కారణంగా ప్రజల సమస్యలు పక్కకు పోతున్నాయి. అలాగే రాజకీయ నాయకుల అవినీతిపై తక్షణం విచారణ జరిగేలా చట్టాల్లో మార్పులు రావాలి. సామాన్యులకు ఎలా అయితే చట్టబద్ధ విచారణ సాగి, శిక్షలు పడుతున్నాయో రాజకీయాల ను, పాలనను అడ్డం పెట్టుకుని కోట్లు గడిస్తున్న నాయకులకు కూడా అలాగే విచారణ జరగాలి. అందుకు తగ్గ కఠిన శిక్షలు పడాలి. ఇలాంటి సంస్కరణలపై దేశవ్యాప్తంగా చర్చ జరగాలి. అక్రమంగా వేలకోట్లు సంపాదిస్తున్న వారంతా మహా నేతాలుగా చలామణి అవుతున్నారు. ఇకపోతే రాష్ట్రాల్లో అధికారంలో ఉండగా అవినీతికి పాల్పడిన నేతలను విచారించి కఠినచర్యలు తీసుకునే అధికారం కేంద్రప్రభుత్వానికి ఉండాలి. కేంద్రంలో అవినీతి జరిగితే కూడా నేతలను తక్షణం విచారించే రాజ్యాంగ వ్యవస్థ రావాలి. ఎప్పటికప్పుడు సంస్కరణలు చేసుకుంటూ.. రాజ్యాంగాన్ని సవరించుకుంటున్న మనం ఈ విషయంలో



కూడా సవరణలకు పూనుకోవాలి. ప్రాంతీయ పార్టీలు అధికారంలోకి రావడం వల్ల ఆయా నేతల కారణంగా ఎక్కువ శాతం అవినీతికి ఆస్కారం ఏర్పడింది. అలాంటి వారి పనిపట్టే చట్టబద్ధ వ్యవస్థ ఉండాలి. రాజకీయ పార్టీల నేతల అవినీతిపై సత్వర విచారణకు సుప్రీం సూచించినా అడుగు ముందుకు పడడం లేదు. ఈ క్రమంలో రాజకీయ వ్యవస్థలో మార్పులు రావాల్సిన అవసరం ఉంది. భారత జనాభా 140 కోట్లకు చేరిన క్రమంలో ప్రజల ఆశలు, ఆకాంక్షలు నెరవేరడం లేదు. పెరుగుతున్న ప్రజల అవసరాలకు అనుగుణంగా పంటల ఉత్పత్తి పెంచాలి. జనాభా నియంత్రణ చర్యలు కఠినంగా అమలు చేయాలి. పాలకుల్లో మార్పులు రావడం లేదు కనుక ప్రజల్లో చైతన్యం రావాలి. ఒకే పార్టీలో ఉంటున్న కొందరు గుత్తాధిపత్యం చెలాయి స్తున్నారు. పాలనలో ఒక్కరే నిరంతరంగా ఉండే విధానం పోవాలి. పార్లమెంట్, అసెంబ్లీలకు ఒక్కరినే నిరంతరంగా ఎన్నుకునే విధానం కూడా మంచిది కాదు. ఇలా చేయడం వల్ల కొందరే అధికారాన్ని గుప్పిట్లో పెట్టుకుని పెత్తనం చెలాయిస్తున్నారు. ఐదేళ్ల కాలానికి ఎన్నికైతే మరో ఐదేళ్ల అధికారం కోసం మాత్రమే ఓటుబ్యాంక్ ప్రణాళికలు అమలు చేస్తున్నారు. ఈ క్రమంలో రాజకీయాల్లో రొటేషన్ పద్దతి రావాలి. అమెరికా తరహాలో కేవలం రెండు పర్యాయాలు మాత్రమే ఎన్నికల్లో పోటీచేసే విధానం రావాలి. ఒక్కరే ఏళ్లతరబడి ఎంపిలుగా, ఎమ్మెల్యేలుగా గెలవకుండా రెండు టర్ముల కాలాన్ని పరిగణించాలి. దానిని కూడా నాలుగేళ్లకే కుదించాలి. ఈ మేరకు రాజ్యాంగంలో సవరణలు రావాల్సి ఉంది. అప్పుడే యువతకు అవకాశం వస్తుంది. యువత రాజీకాయల్లోకి వస్తేనే మార్పులు కూడా వస్తాయి. ఎన్నికల్లో పోటీ చేసేవారికి అర్హతలను కూడా నిర్ణయించాలి. ఇలా అర్హతలు లేకపోవడం వల్లనే స్వాతంత్ర్యానంతరం ప్రజాస్వామ్య ఫలాలు అందరికీ అందడం లేదు. కొందరే పాలకులుగా ఉంటూ..ప్రజల ఆకాంక్షలను విస్మరిస్తున్నారు. అందుకే 77 ఏళ్ల స్వాతంత్యోత్సవంలో ఇంకా పేదలు పేదలుగానే ఉన్నారు. ఆకలి కోసం అలమటిస్తున్న వారు అలాగే ఉన్నారు. రాజకీయ నేతలు కూడా పేదల పేరు చెప్పి పబ్బం గడుపుకుంటున్నారు. ఇదంతా కూడా పాలకుల నిర్లక్ష్యంగానే చూడాలి. మనం వేసే ఓటు సక్రమంగా పనిచేస్తుందా లేదా అన్నది ప్రజలు ఆలోచన చేయాలి. రాజకీయ నేతలను నిలదీయాలి. గ్రామస్థాయిలో నిలదీతలను ప్రజలు అలవర్చుకోవాలి. మన ఓటును ఆయుధంగా చేసుకుని దేశాన్ని సక్రంగా ముందుకు తీసుకుని వెళుతున్నారా లేదా అన్న ఆలోచన చేయాలి. ఏదో ఓటేశామన్న నిర్లిప్త ధోరణి కారణంగా పాలకులు రాజకీయాలను వ్యాపారంగా మార్చుకుని, అధికారం చేతబట్టి శాసిస్తున్నారు. వారి కుటుంబాలను యావత్తూ రాజకీయాల్లోకి దింపి వ్యాపారాలు చేసుకుంటున్నారు. ప్రజలను ఓటుబ్యాంకుగా తయారుచేసుకుని వారిని మభ్యపెట్టడం అలవర్చుకున్నారు. ఎన్నికల అక్రమాల్లో ఆరితేరిన నేతలంతా పాలకులుగా పెత్తనం చెలాయిస్తున్నారు. ఓట్లను కొనుగోలు చేయడం ఎలాగో నేర్చుకున్నారు. తమకు అనుకూలమైన ఎన్నికల అధికారులను, పోలీస్ అధికారులను అడ్డం పెట్టుకుని ఓట్లను వేయించుకుని ఎన్నికవుతున్నారు. ఈ విధానం పోవాలంటే ఎన్నికల్లో భారీ సంస్కరణలు రావాలి. ఒక్కరే నిరంతరంగా సర్పంచ్ నుంచి ఎంపి వరకు ఎన్నికయ్యే పద్ధతికి స్వస్తి పలకాలి. చట్టసభల్లో అమెరికా లాగా కేవలం రెండు పర్యాయాలు మాత్రమే పోటీచేసే అవకాశం మాత్రమే ఉండాలి. ఎంపి, లేదా ఎమ్మెల్యేగా గెలిచిన వారు రెండు టర్మ్‌లకు మించి పనిచేయకుండా చట్టబద్ధ విధానం అమల్లోకి తీసుకుని రావాలి. అలాగే ఒక్కచోట నుంచి పోటీ చేసేలా కూడా మార్పులు రావాలి. జీవితాంతం ఒక్కరే ఎంపిగా లేదా ఎమ్మెల్యేగా ఉండే విధానం పోవాలి. దీనికి తక్షణ రాజ్యాంగ సవరణ అవసరం. దీనిపై ప్రజల్లో చైతన్యం వస్తే తప్ప వారు ప్రజల సమస్యలను చర్చించారు.కొందరు నాయకులు మాత్రమే నిరంతరంగా అధికారాన్ని అడ్డం పెట్టుకునే ఆగత్యం ఉండదు. అలాగే కుటుంబంలో ఒక్కరికి ఒకే పదవి అన్న విధానం కూడా రావాలి. వారసత్వ రాజకీయాలను అడ్డుకోవడానికి ఇది దోహద పడగలదు. దేశంలోని యువత, మేధావులు దీనిపై చర్చచేయాలి. రాజకీయ అవినీతిని నిరోధించేలా రాజ్యాంగ సంస్కరణలకు శ్రీకారం చుడితేనే మన ప్రజాస్వామ్యానికి అర్థం ఉంటుంది. మన ప్రజాస్వామ్యం బలపడుతుంది. ఇలాంటి విషయాల్లో ఎంతమేరకు సత్ఫలితాలు సాధించామో ప్రజలు,మేధావులు చర్చించావాల్సిన అవసరం ఇప్పుడు ఏర్పడింది.

## కార్యాలయాల అద్దె ధరలు దిల్లీలో అధికం



దిల్లీ: దేశంలో కార్యాలయ స్థలాల అద్దె విషయంలో దిల్లీ అత్యంత ఖరీదైనదిగా నిలిచింది. ఇక్కడ చదరపు అడుగుకు అద్దె రూ.340 ఉంది. ఆసియా పసిఫిక్ (ఏపీఏసీ) ప్రాంతంలో ఇది ఆరో ఖరీదైన మార్కెట్ అని స్థిరాస్తి సేవల సంస్థ నైట్‌ఫ్రాంక్ ఆసియా పసిఫిక్ ప్రైమ్ ఆఫీస్ రెంటల్ ఇండెక్స్ జులై-సెప్టెంబరు 2024 నివేదికలో వెల్లడించింది. హాంకాంగ్ అత్యంత ఖరీదైన మార్కెట్‌గా నిలిచిందని తెలిపింది. ముంబయిలో 5 శాతం, బెంగళూరులో 3 శాతం చొప్పున అద్దెలు పెరిగాయని పేర్కొంది. ముంబయిలో చ.అడుగు ధర రూ.317 (8వ స్థానం)గా ఉంది. బెంగళూరులో చ.అడుగు ధర రూ.138 (18వ స్థానం)గా ఉంది. అంతర్జాతీయ కార్పొరేట్లు దేశంలోకి అడుగు పెట్టేందుకు ఆసక్తి చూపిస్తున్నాయని, ఇది క్రమంగా పెరుగుతోందని నైట్ ఫ్రాంక్ ఇండియా ఛైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ శిశిర్ బైజల్ తెలిపారు. జులై-సెప్టెంబరు త్రైమాసికంలో అద్దె లావాదేవీలూ గణనీయంగా పెరిగాయని పేర్కొన్నారు.

## పీఎంఎస్, ఏఐఎఫ్, రీట్‌ల వైపు సంపన్నుల మొగ్గు



### నిపుణుల సలహాలకు ప్రాధాన్యం

### క్రిసిల్ భాగస్వామ్యంతో 360 వన్ వెల్త్ నివేదిక

**మనదేశంలో ఎంతో సంపద గల ధనికులు తమ పెట్టుబడుల విషయంలో ఎటువంటి ఆలోచనలు చేస్తున్నారు, ఎక్కడ పెట్టుబడులు పెడుతున్నారు... అనేది ఎంతో ఆసక్తికరమైన విషయం. గతంలో అయితే భూములు, భవనాలు, బంగారం, వజ్రాభరణాలపై పెట్టుబడులు పెట్టడం అధికంగా కనిపించేది. గత రెండు దశాబ్దాలుగా ఈక్విటీ పెట్టుబడుల సంస్కృతి విస్తరించింది.**

అందుకే స్టాక్ మార్కెట్లోకి భారీగా పెట్టుబడులు ప్రవహించాయి. ఇక ఇప్పుడు ఈ ధోరణి కూడా మారుతోంది. సంపన్నుల ఆలోచనలు వేరుగా ఉన్నాయి. పీఎంఎస్ (పోర్ట్‌ఫోలియో మేనేజ్‌మెంట్ సర్వీసెస్), ఏఐఎఫ్ (ఆల్టర్నేటివ్ ఇన్వెస్ట్‌మెంట్ ఫండ్స్), రీట్స్ (రియల్ ఎస్టేట్ ఇన్వెస్ట్‌మెంట్ ట్రస్ట్స్) వంటి కొత్త రకం సాధనాల ద్వారా పెట్టుబడులు పెట్టేందుకు ఆసక్తి చూపుతున్నారు. క్రిసిల్ సహకారంతో 360 వన్ వెల్త్ నిర్వహించిన అధ్యయనంలో ఈ విషయం వెల్లడైంది. దేశవ్యాప్తంగా 388 మంది అత్యంత ధనవంతుల నుంచి సేకరించిన సమాచారంతో దీనికి సంబంధించిన నివేదికను రూపొందించింది. ఇందులో ఇంకా ఎన్నో ఆసక్తికరమైన అంశాలు వెలుగు చూశాయి. అవేమిటంటే..సంప్రదాయ పెట్టుబడి సాధనాల నుంచి సంపన్నులు తమ పెట్టుబడులను కొత్త తరం పెట్టుబడి సాధనాలకు మళ్లిస్తున్నారు. అందుకే పీఎంఎస్, ఏఐఎఫ్, రీట్స్ వంటి సాధనాలు ఇటీవల కాలంలో ఆదరణ పొందుతున్నాయి. సంపన్నుల్లో ఎక్కువ మంది నిపుణులైన సలహాదార్ల సేవలు తీసుకుంటున్నారు. నూటికి 77 శాతం మంది నిపుణుల సలహాలు, సేవలపై ఆధారపడుతున్నట్లు తేలింది. కొంత మంది సంపన్నులు, ముఖ్యంగా 60 ఏళ్ల వయసు పైబడ్డవారు స్వచ్ఛంద, సామాజిక సేవా కార్యక్రమాలకు అధికంగా నిధులు కేటాయిస్తున్నారు. తమ తర్వాత తమ సంపద వారసుల్లో ఎవరెవరికి, ఏమేరకు చెందాలనే అంశంపై దృష్టి సారిస్తున్నారు. ఈ విషయంలో స్పష్టమైన ప్రణాళికను తయారు చేసి సిద్ధంగా పెడుతున్నారు. ఈఎస్‌జీ (ఎన్విరాన్‌మెంట్, సోషల్, గవర్నెన్స్) పెట్టుబడులు పెరుగుతున్నాయి. ధనికుల్లో దాదాపు 68 శాతం మంది ఈఎస్‌జీ విభాగాలకు చెందిన కంపెనీలపై పెట్టుబడి పెట్టేందుకు ముందుకు వస్తున్నారు. పెట్టుబడుల విషయంలో బాధ్యతాయుతంగా మెలగాలనే వైఖరి కనిపిస్తోంది. సంపన్నుల్లో మహిళల వాటా గణనీయంగా పెరుగుతోంది. తక్కువ రిస్కు కల, స్థిరమైన ఆదాయాన్ని ఇచ్చే పెట్టుబడుల వైపు మహిళలు ఆసక్తిగా ఉన్నారు. అంతేగాక సంపద నిర్వహణ నిర్ణయాల్లో మహిళలు చురుగ్గా పాల్గొంటున్నారు.

#### ధనవంతుల సంఖ్య పైపైకి...

మనదేశంలో గత కొంతకాలంగా ధనవంతుల సంఖ్య పెరుగుతోంది. మనదేశ ఆర్థిక వ్యవస్థ 4 బిలియన్ డాలర్లకు చేరువగా ఉన్న విషయం విదితమే. ఫిన్‌టెక్, ఇ-కామర్స్, స్పేస్ టెక్నాలజీ, రక్షణ, రైల్వే రంగాలు అనూహ్యంగా విస్తరించడం మన ఆర్థిక వ్యవస్థకు మేలు చేస్తోంది. దీనివల్ల తలసరి ఆదాయం పెరగడంతో పాటు ధనికుల సంఖ్య కూడా పెరుగుతోంది. మనదేశంలో 334 మంది బిలియనీర్లు ఉన్నట్లు అంచనా. ఇందులో ఎక్కువ మంది ముంబయి నగరంలోనే ఉన్నారు. ఆసియా ఖండంలో బిలియనీర్ల రాజధానిగా ముంబయి నగరానికి పేరు వస్తోంది. ఈ నేపథ్యంలో మనదేశంలో ఉన్న ధనికుల పెట్టుబడి నిర్ణయాలు ఎలా ఉంటున్నాయనేది తెలుసుకోవడానికి ఈ అధ్యయనం ఉపకరిస్తుందని 360 వన్ ఎండీ, సీఈఓ కరణ్ భగత్ వివరించారు. సంపద నిర్వహణ బాధ్యతలను సొంతంగా చేపట్టడం కంటే నిపుణులకు అప్పగించేందుకు ఎక్కువ మంది సంపన్నులు ఆసక్తిగా ఉన్న విషయం ఈ అధ్యయనంలో వెల్లడైనట్లు ఆయన పేర్కొన్నారు. వెల్త్ మేనేజర్ల అనుభవం, నైపుణ్యం, విశ్వసనీయత... తదితర అంశాలను పరిగణనలోకి తీసుకొని తమకు అన్ని విధాలుగా నచ్చిన వారికి తమ సంపద నిర్వహణ బాధ్యతలు అప్పగిస్తున్నారని తెలిపారు. మనదేశంలో సంపద నిర్వహణ తీరుతెన్నులు వినూత్నమైన మార్పులకు లోనవుతున్నట్లు క్రిసిల్ లిమిటెడ్ సీనియర్ డైరెక్టర్ జిజు వైద్యనాథన్ వివరించారు. సంపద నిర్వహణ సేవలకు గిరాకీ పెరగడం ఒక ఎత్తయితే, వారసత్వ ప్రణాళిక, ఎస్టేట్ నిర్వహణపై సంపన్నులు దృష్టి సారించడం మరొక ఆసక్తికరమైన అంశమని ఆయన తెలిపారు. ప్రైవేట్ ఈక్విటీ (పీఈ) పెట్టుబడుల వైపు కొంత మంది ఆసక్తి చూపుతున్నట్లు వెల్లడించారు.

## జాబ్ కోసం సెర్చ్ చేస్తే.. రూ.1.94 లక్షలు పోయాయ్



సైబర్ నేరగాళ్ల ఆగడాలు రోజు రోజుకి ఎక్కువైపోతున్నాయి. జాబ్స్ అంటూ, స్టాక్ మార్కెట్స్ అంటూ, బంధువులు అంటూ.. వివిధ మార్గాల్లో ప్రజలను మోసం చేయడానికి సిద్ధంగా ఉన్నారు. తాజాగా జాబ్ కోసం సెర్చ్ చేస్తున్న మహిళను మోసం చేసి రూ. 1.94 లక్షలు కాజేశారు. కర్ణాటకలోని ఉడుపికి చెందిన అర్చన అనే మహిళ ఇన్‌స్టాగ్రామ్‌లో పార్ట్‌టైమ్ జాబ్‌ల కోసం వెతుకుతుండగా.. అమెజాన్ జాబ్‌లను ఆఫర్ చేస్తున్నట్లు ఒక ప్రకటన చూసింది. ఇది చూసి ఆ ప్రకటన మీద క్లిక్ చేస్తే.. అది నేరుగా వాట్సాప్ చాట్‌కు తీసుకెళ్లింది. స్కామర్‌లు.. రిక్రూటర్‌లుగా నటిస్తూ, ఆమెకు ఉత్సాహం కలిగించే ఆఫర్‌ను అందించారు. అధిక మొత్తంలో లాభాలను పొందాలంటే.. చిన్న మొత్తంలో ఇన్వెస్ట్ చేయాలని స్కామర్లు సూచించారు. ఇది నిజమని నమ్మి.. అక్టోబర్ 18 నుంచి 24 మధ్య సుమారు రూ. 1.94 లక్షలను వివిధ యూపీఐ ఐడీలకు బదిలీ చేసింది. అయితే చివరకు రిటర్న్‌లు రాకపోవడంతో.. మోసపోయామని గ్రహించింది. దీంతో ఈ విషయాన్ని అధికారుల దృష్టికి తీసుకెళ్లింది. స్కామర్లు ప్రజలను మోసం చేయడానికి ఎన్నో ఎత్తులు వేస్తుంటారు. కాబట్టి ప్రజలు ఇలాంటి వాటి నుంచి తప్పించుకోవానికి ఎప్పుడూ తెలియని నంబర్స్ నుంచి వచ్చే కాల్స్, లింక్స్ లేదా మెసేజ్‌లకు స్పందించకుండా ఉండాలి. అవతలి వ్యక్తి అనుమానంగా అనిపిస్తే తప్పకుండా సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేయాలి.

## ధర పెరిగినా, తగ్గినా.. భారత్‌లోనే బంగారం చీప్!

ఖతార్, సింగపూర్, యూఏఈ వంటి దేశాలతో పోలిస్తే.. భారతదేశంలో బంగారం ధరలు కొంత తక్కువగా ఉన్నాయని బిజినెస్ ఇన్‌సైడర్ నివేదిక పేర్కొంది. 2024 నవంబర్ 16 నాటికి భారతదేశంలో బంగారం ధరలు రూ.75,650 (24 క్యారెట్ల 10గ్రా), రూ.69,350 (22 క్యారెట్ల 10గ్రా)గా ఉన్నాయి. నవంబర్ 1వ తేదీ ధరలతో పోలిస్తే.. ప్రస్తుత ధరలు చాలా క్షీణించినట్లు తెలుస్తోంది. యూఏఈలో 10 గ్రాముల 24 క్యారెట్ల బంగారం ధర రూ.76,204. సింగపూర్‌లో రూ.76,805, ఖతార్‌లో రూ.76,293, ఒమన్‌లో రూ.75,763గా ఉంది. ఈ ధరలతో పోలిస్తే.. భారతదేశంలో బంగారం ధరలు కొంత తక్కువే అని స్పష్టంగా అర్థమవుతోంది. భారత్‌లో బంగారం తగ్గుదలకు కారణంమార్కెట్ విశ్లేషకుల ప్రకారం.. బంగారం ధర తగ్గడానికి కారణం అమెరికాలో అధ్యక్ష ఎన్నికలు ముగియడం, ఇతర భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలు అని తెలుస్తోంది. యూఎస్ ఫెడరల్ రిజర్వ్ రేటు తగ్గుదల కూడా గోల్డ్ రేటు తగ్గడానికి దోహదపడింది. భారతదేశంలో బంగారం మీద పెట్టుబడి పెట్టే పెట్టుబడిదారుల సంఖ్య ఎక్కువగానే ఉన్నప్పటికీ.. ఒమన్, ఖతార్, సింగపూర్, యుఏఈ వంటి దేశాల్లో మరింత ఎక్కువగా ఉన్నట్లు సమాచారం. ఇది కూడా అక్కడ బంగారం ధరల పెరుగుదలకు కారణం అయింది.





## మార్కెట్లో కవాసాకి జడ్ హెచ్2.. జడ్ హెచ్2 ఎస్ఈ బైక్స్ ఆవిష్కరణ..

### రూ.24.18 లక్షల నుంచి షురూ..!

ప్రముఖ ద్విచక్ర వాహనాల తయారీ సంస్థ కవాసాకీ ఇండియా భారత్ మార్కెట్లోకి 2025 జడ్ హెచ్2 జడ్ హెచ్2 ఎస్ఈ మోటారు సైకిళ్లను ఆవిష్కరించింది. 2025 జడ్ హెచ్2 మోటారు సైకిల్ రూ.24.18 లక్షలు (ఎక్స్ షోరూమ్), జడ్ హెచ్2 ఎస్ఈ ( మోటారు సైకిల్ రూ.28.59 లక్షలు పలుకుతుంది. రెండు మోటారు సైకిళ్లు ఒకేలా ఉన్నా, జడ్ హెచ్2 ఎస్ఈ మోటారు సైకిల్‌లో మరింత ప్రీమియం హార్డ్ వేర్ ఉంటుంది. మెటాలిక్ మ్యాట్టె గ్రాఫెన్ స్టీల్ గ్రే లేదా మిర్రర్ కోటెడ్ బ్లాక్, స్టాండర్డ్ మోడల్ ఎమరాల్డ్ బ్లేజ్డ్ గ్రీన్ లేదా మెటాలిక్ మ్యాట్టె గ్రాఫీన్ స్టీల్ గ్రే లేదా మెటాలిక్ డియాబ్లో బ్లాక్ మెషిన్ 2025 పవర్ ఫుల్ సూపర్ చార్జిడ్ జడ్ హెచ్2 ఎస్ఈ లభిస్తుంది. 0రెండు మోటారు సైకిళ్లు 998సీసీ, ఇన్ లైన్ ఫోర్ సిలిండర్, లిక్విడ్ కూల్డ్ ఇంజిన్ కలిగి ఉంటాయి. గరిష్టంగా 11,000 ఆర్పీఎం వద్ద 197.2 బీహెచ్పీ విద్యుత్, 8,500 ఆర్పీఎం వద్ద 137 ఎన్ఎం టార్క్ వెలువరిస్తుంది. స్లిప్, అసిస్ట్ క్లచ్ తోపాటు 6-స్పీడ్ గేర్ బాక్స్ ఉంటాయి. బ్రేకింగ్ సెటప్‌లో ట్విన్ 320ఎంఎం ఫ్రంట్ డిస్క్, సింగిల్ 260ఎంఎం రోటర్ ఉంటాయి.

## రెడ్‌మీ నుంచి మరో బడ్జెట్ ఫోన్ రెడ్‌మీ ఏ4 5జీ.. 20న మార్కెట్లో ఆవిష్కరణ..!

ప్రముఖ చైనా స్మార్ట్ ఫోన్ల తయారీ సంస్థ షియోమీ అనుబంధ రెడ్‌మీ తన రెడ్‌మీ ఏ4 5జీ (%=వంఎఱ ాా4 5+%) ఫోన్‌ను ఈ నెల 20న ఆవిష్కరించనున్నది. క్వాల్ కామ్ స్నాప్ డ్రాగన్ 4ఎస్ జెన్ 2 మొబైల్ ఎస్వోసీ ప్రాసెసర్ తో వస్తున్న ఈ ఫోన్ ధర రూ.10 వేల లోపు ఉండనున్నది. గత నెలలో జరిగిన ఇండియన్ మొబైల్ కాంగ్రెస్ (ఐఎంసీ) ఈవెంట్‌లో రెడ్‌మీ తన రెడ్‌మీ ఏ4 5జీ ఫోన్‌ను ఆవిష్కరించింది. తన రెడ్‌మీ ఏ4 5జీ (%=వంఎఱ ాా4 5+%) ఫోన్ క్వాల్ కామ్ స్నాప్ డ్రాగన్ 4ఎస్ జెన్ 2 మొబైల్ ప్రాసెసర్ తో పని చేస్తుంది. ఫాస్ట్ చార్జింగ్ మద్దతుతోపాటు 5160 ఎంఏహెచ్ కెపాసిటీ గల బ్యాటరీతో వస్తుంది. 50-మెగా పిక్సెల్ డ్యుయల్ రేర్ కెమెరా సెటప్ ఉంటుంది. 120 హెర్ట్జ్ రీఫ్రెష్ రేటు మద్దతుతో 6.88 అంగుళాల డిస్ ప్లే ఉంటుంది. ఇక సెల్ఫీలూ వీడియో కాల్స్ కోసం 8-మెగా పిక్సెల్ కెమెరా ఉంటది. ఈ ఫోన్ ఆండ్రాయిడ్ 14 ఓఎస్ బేస్డ్ హైపర్ ఓఎస్ స్కిన్ వర్షన్ మీద పని చేస్తుంది. సైడ్ మౌంటెడ్ ఫింగర్ ప్రింట్ సెన్సర్, యూఎస్బీ టైప్ సీ చార్జింగ్ పోర్ట్ కనెక్టివిటీ కలిగి ఉంటుంది. శాండ్ విచ్ డిజైన్, డ్యుయల్ టోన్ గ్లాస్ ఫినిష్‌తో వస్తోంది. భారత్ మార్కెట్లో రెడ్ మీ ఏ4 5జీ ఫోన్ 4జీబీ ర్యామ్ విత్ 128 జీబీ స్టోరేజీ వేరియంట్ రూ.10 వేల లోపు ధరకే లభిస్తుందని షియోమీ ధృవీకరించింది. బ్యాంకు, లాంచింగ్ ఆఫర్లతో కలిసి ఫోన్ రూ.8,499లకే లభిస్తుందని తెలుస్తోంది.



## రాజధానిలో ఇళ్ల ధరలు రెట్టింపు..

న్యూఢిల్లీ: దేశ రాజధాని ప్రాంతమైన గురుగ్రామ్, నోయిడా, గ్రేటర్ నోయిడా, ఘజియాబాద్ (ఢిల్లీ ఎన్‌సీఆర్ ప్రాంతం) పరిధిలో గడిచిన ఐదేళ్ల కాలంలో కొత్త ప్రాజెక్టుల్లోని ఇళ్ల ధరలు సగటున రెట్టింపైనట్టు రియల్ ఎస్టేట్ డేటా అనలైటిక్ సంస్థ ప్రాప్ ఈక్విటీ తెలిపింది. 2019 నుంచి 2024 సెప్టెంబర్ మధ్య కాలంలో నోయిడాలో అత్యధికంగా చదరపు అడుగు (ఎస్ఎఫ్‌టీ) ధర 152 శాతం మేర పెరిగి రూ.5,910 నుంచి రూ.14,946కు చేరింది. ఘజియాబాద్‌లో 139 శాతం పెరిగి రూ.3,691 నుంచి రూ.8,823కు చేరింది. గురుగ్రామ్‌లో ఎస్ఎఫ్‌టీ ధర రూ.19,535కు చేరింది. 2019లో ఉన్న రూ.8,299తో పోల్చి చూస్తే 135 శాతం పెరిగింది. గ్రేటర్ నోయిడాలో చదరపు అడుగు ధర 121 శాతం పెరిగి రూ.8,601గా ఉంది. 2019లో ఇక్కడ చదరపు అడుగు రేటు రూ.3,900గా ఉంది.







## ధనుష్ ఆ హీరోయిన్లందరినీ వేధించాడు: సింగర్

నయనతారకు సంబంధించిన డాక్యుమెంటరీ విషయంలో కోలీవుడ్‌లో పెద్ద చర్చ జరుగుతుంది. నయన్‌కు ధనుష్ నోటీసులు పంపిన తర్వాత ఈ అంశం నెట్టింట దుమారం రేగుతుంది. దీంతో తాజాగా ధనుష్‌పై సింగర్ సుచిత్ర సంచలన ఆరోపణలు చేసింది. సుచీ లీక్స్‌తో ఆమె సౌత్ ఇండియాలో అందరికీ పరిచయమే. నయన్‌కు మద్ధతుగా ధనుష్‌పై ఆమె చేసిన కామెంట్స్ కోలీవుడ్‌లో వైరల్ అవుతున్నాయి. యూట్యూబ్ వేదకగా సుచిత్ర మాట్లాడుతూ.. 'ధనుష్ వల్ల కష్టాలు ఎదుర్కొన్నది నయనతార మాత్రమే కాదు.. ఇప్పుడు నయనతారకు సపోర్ట్‌గా ఉన్న చాలా మంది నటీమణులు ఇలాంటి ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. అతని వల్ల సుమారు 150 మంది నటీమణులు పలు ఇబ్బందులు పడ్డారు. నిజానికి ధనుష్‌తో కలిసి నటించిన మొదటి సినిమా నటీమణులకు కూడా ఇలాంటి వేధింపులే ఎదురయ్యాయి. చివరకు తన తల్లి పాత్రలో నటించిన నటీమణులను కూడా ధనుష్ వేధించాడు. ధనుష్ ఇప్పటి వరకు సుమారు 50 సినిమాల్లో నటించాడు. అలా ఒక్కో సినిమాకు ముగ్గురు నటీమణుల చొప్పున 150 మంది నటీమణులను ఆయన ఇబ్బంది పెట్టాడు. ధనుష్ వల్ల ఇందులో కొందరికి లైంగిక వేధింపులను ఎదుర్కొంటే.. మరికొందరికి వృత్తిపరమైన వేధింపులకు గురికావడం జరిగింది. అయితే, కొంతమంది నటీమణులకు తమ ఇమేజ్ డ్యామేజ్ అయ్యేలా కూడా ధనుష్ ప్రవర్తించాడు. నచ్చకపోతే నయన్ మాదిరి వ్యక్తిగతంగా ఇబ్బంది పెడతాడు. ధనుష్ సైకో కాబట్టి అన్ని విధాలా ఇబ్బందులకు గురిచేస్తాడు.' అని ఆమె మాట్లాడింది.సుచిత్ర వ్యాఖ్యలపై ధనుష్ ఫ్యాన్స? మండి పడుతున్నారు. ధనుష్‌పై ఉన్న ద్వేషం కారణంగానే ఆమె ఇలా మాట్లాడుతుందని వారు పేర్కొంటున్నారు. తమ హీరో నిశ్శబ్ధంగా ఉంటే తప్పు చేసినట్లు కాదని తెలుపుతున్నారు. నిజనిజాలేంటో త్వరలో అందరికీ తెలుస్తాయిని చెప్పుకొస్తున్నారు.ధనుష్ నిర్మాతగా ఉన్న 'నానుమ్ రౌడీ దానే' చిత్రానికి సంబంధించిన మూడు సెకండ్ల వీడియోను నయన్ తన డాక్యుమెంటరీ కోసం ఉపయోగించడంతో ఈ గొడవ మొదలైంది. తన అనుమతి లేకుండా సినిమాకు సంబంధించిన వీడియోను ఎలా ఉపయోగిస్తారని నయన్‌పై కాపీరైట్ చట్టం కింద రూ. 10 కోట్ల నష్టపరిహారం నోటీసులు పంపారు.



## పూనమ్ కౌర్ మరో సంచలన ట్వీట్.. ఏకంగా స్టార్ హీరో అంటూ!

కొన్నిరోజుల క్రితం దర్శకుడు త్రివిక్రమ్‌ని టార్గెట్ చేస్తూ ట్వీట్ చేసిన నటి పూనమ్ కౌర్.. తాజాగా మరో షాకింగ్ ట్వీట్ చేసింది. మరో సంచలన ట్వీట్‌తో ప్రకంపనలు సృష్టించింది. ఈసారి ఏకంగా టాలీవుడ్ హీరోపై తీవ్రమైన ఆరోపణలు చేసింది. కోలీవుడ్‌లో ధనుశ్- నయనతార వివాదం కొనసాగుతున్న వేళ.. పూనమ్ కౌర్ ట్వీట్ మరోసారి హాట్ టాపిక్‌గా మారింది.పూనమ్ తన ట్వీట్‌లో రాస్తూ..'నేను తెలుగులో చేసిన ఒక సోషియో ఫాంటసీ చిత్రంలో చేశా. నాతో పాటు ఓ అమ్మాయి కూడా నటించింది. ఆ తర్వాత తను హీరోయిన్‌గా కూడా చేసింది. అయితే కొన్నేళ్లుగా సినిమాలు చేయడం మానేసింది. అంతేకాదు ఎవరికీ కనిపించకుండా పోయింది. ఇటీవల తను ఓ డొమెస్టిక్ ఫ్లైట్‌లో కలిసింది. పెళ్లి షాపింగ్‌కు వచ్చానని.. ఈ విషయం ఎవరికీ చెప్పొద్దని అడిగింది. అంతేకాదు.. తాను యూఎస్ వెళ్లినప్పుడు ?అతను అదే ఫ్లైట్‌లో కనిపించాడని చెప్పింది. ఓ సినిమాలో ఇంటిమేట్ సీన్ టైమ్‌లో నాపై అసభ్యంగా ప్రవర్తించాడని తెలిపింది. అందువల్లే ఇండస్ట్రీ వదిలి యూఎస్ వెళ్లి చదువుకుంటున్నట్లు వివరించింది. అయినప్పటికీ ఆ హీరో వేధింపులు తగ్గలేదంటూ అమ్మాయి వివరించింది.' అని పూనమ్ తెలిపింది. దీంతో మరోసారి పూనమ్ కౌర్ ట్వీట్ సినీ ఇండస్ట్రీలో చర్చనీయాంశంగా మారింది. అందులో తన ట్వీట్‌లో తమిళనాడు అంటూ ప్రస్తావించింది. ప్రస్తుతం కోలీవుడ్‌లో ధనుశ్-నయనతార మధ్య వార్ నడుస్తోంది. ఈ సమయంలో పూనమ్ కౌర్ ట్వీట్ మరోసారి హాట్ టాపిక్‌గా మారింది. అయితే ఆ హీరో ఎవరనేది మాత్రం వెల్లడించలేదు.

## కెరియర్‌లోనే తొలిసారి..

కంగువా చిత్రానికి కళ్లుచెదిరిపోయే రెమ్యునరేషన్ తీసుకున్న దిశా పటానీ..! కోలీవుడ్ స్టార్ సూర్య నటించిన చిత్రం కంగువ. పీరియాడికల్ యాక్షన్ మూవీని దర్శకుడు సిరుత్తై శివ తెరకెక్కించారు. ఈ భారీ బడ్జెట్‌తో ప్రముఖ నిర్మాణ సంస్థలు స్టూడియో గ్రీన్, యూవీ క్రియేషన్స్ బ్యానర్‌పై కేఈ జ్ఞానవేల్ రాజా, వంశీ, ప్రమోద్ నిర్మించారు. ఈ నెల 14న విడుదల ఈ చిత్రానికి మిశ్రమ స్పందన వస్తున్నది. ఇక మూవీలో బాలీవుడ్ నటుడు బాబీ డియోల్ ప్రతినాయకుడిగా నటించాడు. హీరోయిన్‌గా హాట్‌బ్యూటీ దిశా పటానీని నటించింది. కంగువ మూవీ కోసం దిశా పటానీ కళ్లు చెదిరేలా రెమ్యునరేషన్ తీసుకున్నది. ఈ మూవీలో దిశా పటానీ తన నటనతో ఏమాత్రం ఆకట్టుకోలేకపోయింది. గతంలో వచ్చిన చిత్రాల్లోనూ నటనతో ఆకర్షించలేకపోయింది. కేవలం అందాల ఆరబోతను చూసే ఆమెకు ఛాన్స్ ఇస్తున్నారంటూ పలువురు విమర్శిస్తున్నారు. ఇక మూవీ కోసం కోసం దిశ రూ.5కోట్లు రెమ్యునరేషన్ వసూలు చేసింది. గతంలో ఏ సినిమాకు తీసుకోని విధంగా కంగువా మూవీకి భారీగా ఫీజు వసూలు చేసిందని టాక్ వినిపిస్తున్నది.



## వచ్చే వారం బరిలోకి

కథానాయకుడు రామ్‌చరణ్ కొత్త చిత్రం కోసం రంగంలోకి దిగేందుకు సిద్ధమవుతున్నారు. ప్రస్తుతం ఆయన నటిస్తున్న 16వ సినిమాని బుచ్చిబాబు తెరకెక్కిస్తున్న సంగతి తెలిసిందే. మైత్రీ మూవీ మేకర్స్, సుకుమార్ రైటింగ్స్, వృద్ధి సినిమాస్ సంస్థలు సంయుక్తంగా నిర్మిస్తున్నాయి. కథానాయకుడు రామ్‌చరణ్ కొత్త చిత్రం కోసం రంగంలోకి దిగేందుకు సిద్ధమవుతున్నారు. ప్రస్తుతం ఆయన నటిస్తున్న 16వ సినిమాని బుచ్చిబాబు తెరకెక్కిస్తున్న సంగతి తెలిసిందే. మైత్రీ మూవీ మేకర్స్, సుకుమార్ రైటింగ్స్, వృద్ధి సినిమాస్ సంస్థలు సంయుక్తంగా నిర్మిస్తున్నాయి. జాన్వీ కపూర్ కథానాయిక. ఇప్పటికే లాంఛనంగా మొదలైన ఈ సినిమా రెగ్యులర్ చిత్రీకరణకు సిద్ధమైంది. దీని తొలి షెడ్యూల్ వచ్చే వారం నుంచి మైసూర్‌లో ప్రారంభం కానుందని సమాచారం. ఇందుకు తగ్గట్లుగా ఇప్పటికే అన్ని ఏర్పాట్లు పూర్తి చేస్తున్నట్లు తెలిసింది.ఓ ఆటను కేంద్రంగా చేసుకుని బలమైన భావోద్వేగాలు నిండిన కథాంశంతో ఈ చిత్రాన్ని ముస్తాబు చేయనున్నట్లు తెలుస్తోంది. దీనికోసం చరణ్ తన లుక్‌ను కూడా మార్చుకుంటున్నారు. ఇందులో కన్నడ స్టార్ శివ రాజ్‌కుమార్ ముఖ్య పాత్ర పోషిస్తున్నారు. ఏఆర్ రెహమాన్ సంగీతమందిస్తుండగా.. రత్నవేలు ఛాయాగ్రాహకుడిగా వ్యవహరించనున్నారు.





## సినీ నటి కస్తూరికి రిమాండ్

తెలుగువారిపై అభ్యంతరకర వ్యాఖ్యలు చేసిన సినీ నటి కస్తూరిని చెన్నై పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. శనివారం గచ్చిబౌలిలో ఆమెను అరెస్టు చేసి చెన్నైకి తరలించారు. తాజాగా ఇవాళ ఆమెను చెన్నైలోనే ఎగ్మోర్ కోర్టులో హాజరుపరచగా ఈ నెల 29 వరకు జ్యుడీషియల్ రిమాండ్ విధించారు.కాగా బ్రాహ్మణులకు రక్షణ కల్పించేందుకు ప్రత్యేక చట్టం తేవాలని డిమాండ్ చేసే క్రమంలో తెలుగువారిపై కస్తూరి అనుచిత వ్యాఖ్యలు చేసింది. సుమారు 300 ఏళ్ల క్రితం రాజుల పరిపాలనలో అంతఃపుర మహిళలకు సేవ చేయడానికి తెలుగు వారు తమిళనాడుకు వచ్చారంది.

### క్షమాపణలు చెప్పిన కస్తూరి

అలా వచ్చినవారంతా ఇప్పుడు తమది తమిళ జాతి అంటూ పెద్దపెద్ద మాటలు మాట్లాడుతున్నారని పేర్కొంది. అలాగైతే ఎప్పుడో ఇక్కడకు వచ్చిన బ్రాహ్మణులను తమిళులు కాదని చెప్పడానికి తెలుగువారు ఎవరంటూ ప్రశ్నించింది. ఈ వ్యాఖ్యలు సోషల్ మీడియాలో తీవ్ర దుమారాన్ని రేపాయి. దీనిపై చెన్నైలో నివసించే తెలుగు వారు మండిపడ్డారు. ఆమెపై పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఆ తర్వాత తెలుగువారికి కస్తూరి క్షమాపణలు చెప్పింది.


Printed, Published and Edited by Makam Gangadhar, H.No. 11-13-1100, Dwarakanagar Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.S. Owned by Makam Gangadhar and Printed at MGR Publications, H.No. 11-13-1100, Dwarakanagar Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.S. Editor & Managing Director: Makam Gangadhar +919393446188, RNI No. APTEL/2012/45151.